ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
ఆదివారం 13, ఏప్రిల్ 2025 | 16 పేజీలు





# ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్

-ముగ్గురు మావోయిస్టులు మృతి

-మృతుల్లో మట్వాడ ఏరియా కమిటీ మెంబర్ పూనెం అనిల్ మృతి

2వ పేజీలో...

# వనజీవి.. అస్తమయం

## గుండెపోటుతో పద్మశ్రీ దరిపల్లి అనంత రామయ్య మృతి

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త

పర్యావరణ పరిరక్షకులు, మొక్కలు నాటటానికి మించి మరో ప్రత్యామ్నాయం ఈజగతిలో లేదని చాటి చెప్పిన ప్రకృతి ప్రేమికుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత దరిపల్లి అనంత రామయ్య(85) అస్తమించారు. ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లి గ్రామంలో శనివారం తెల్లవారు జామున గుండె పోటు రావడంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన వైద్యం కోసం ఖమ్మం ప్రభుత్వ హాస్పిటల్ కు తీసుకెళ్లగా అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. కోటికి పైగా మొక్కలు నాటి, జీవకోటికి ప్రాణ వాయువుగా నిలిచి తన ఇంటి పేరునే వనజీవిగా మార్చుకుని ఎంతోమంది ప్రకృతి ప్రేమికులకు ప్రేరణగా నిలిచిన రామయ్యకు 2017లో కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు తో సత్కరించింది. 2005లో సెంటర్‌ఫర్ మీడియా సర్వీసెస్ సంస్థ వనమిత్ర అవార్డుతో గౌవరవించింది. 'యూనివర్సల్ గ్లోబల్ పీస్' అనే అంతర్జాతీయ సంస్థ ఆయనకు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది. 1995లో భారత ప్రభుత్వం నుంచి 'వనసేవా' అవార్డును సైతం సొంతం చేసుకున్నారు పద్మశ్రీ వనజీవి రామయ్య.



కోటికి పైగా మొక్కలు నాటి, దేశానికే ఆదర్శం..

2017లో కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారం అందుకున్న రామయ్య

నేడు ప్రభుత్వ లాంచనాలతో అంత్యక్రియలు!

### పద్మశ్రీ రామయ్య కుటుంబ నేపథ్యం...

ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన వనజీవి రామయ్య జూలై 1వ తేదీ 1937లో లాలయ్య పుల్లమ్మ దంపతులకు జన్మించారు. అసలు పేరు దరిపల్లి రామయ్య కాగా మొక్కలు నాటడమే జీవిత ఆశయంగా మలుచుకుని కోట్ల మొక్కలు నాటడంతో ఆయన ఇంటిపేరు 'వనజీవి'గా మారిపోయింది. పుట్టి పెరిగింది ముత్తగూడెం గ్రామం కాగా తన భూములు రెడ్డిపల్లిలో ఉండగా అక్కడే

9లో..







2వ పేజీలో...

# ఆయిల్ ఫెడ్‌పై.. కేసు నమోదు

రూ.32 కోట్ల ఫేక్ ఎఫ్ఎఫ్‌బి కొనుగోళ్లంటూ ఆరోపణ

దీంతో గిరిజన రైతుకు ధరలు తగ్గాయని వివరణ

ఈ అంశంపై ఇప్పటికే కోర్టులో నెగ్గిన సమాఖ్య

ఇది ముగిసిన అధ్యాయమేనా

ఇక్కడ "రెస్‌జ్యుడికట" సూత్రం వర్తిస్తుందా

నేషనల్ కౌన్సిల్‌కి జ్యుడిషియరీ పవర్స్ ఉంటాయా

రైతు వర్గాల్లో ఆసక్తికర చర్చ

## ఎన్‌సిఎస్‌టిలో గిరిజన నాయకుడి ఫిర్యాదు

అశ్వారావుపేట-ప్రభాతవార్త

ఫేక్ ముడిపామాయిల్ కొనుగోళ్ళతో పెద్దఎత్తున టిఎస్ ఆయిల్‌ఫెడ్ నిధులను దారిమళ్ళించిందని, తద్వారా లేని ఫ్రూట్ క్రషింగ్ ఉన్నట్లు చూపడం వల్ల గిరిజన ఆయిల్‌పాం రైతులు తీవ్రంగా నష్టపోయారని, కాబట్టి విచారణ జరిపించాలంటూ గిరిజన నాయకుడు కారం శ్రీరాములు ఇచ్చిన ఆన్‌లైన్ ఫిర్యాదు మేరకు.,జాతీయ ఎస్‌టి కమీషన్ కేసు నమోదు చేసింది. 18.03.2025 తేదీన కంప్లయింట్ పెట్టగా.,"ఎన్‌సిఎస్‌టిగ్రామ్ కేస్ నెంబర్: ఎన్‌సిఎస్‌టి/డిఈవి-4837/టిఎస్/410/2025-



# నిర్లక్ష్యం నీడలో.. రెవెన్యూ వ్యవస్థ

అస్తవ్యస్తంగా మారిన రేషన్ కార్డుల వ్యవహారం

చనిపోయిన వ్యక్తుల పేర్లు తొలగించని వైనం

పది సంవత్సరాలుగా కొనసాగింపు

ఉద్యోగాలు చేస్తున్న వ్యక్తులకు రేషన్ కార్డులు

కారేపల్లి ప్రభాతవార్త

ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు రేషన్ కార్డే కొలమానం. ప్రతి 5

2వ పేజీలో...

## రూ.3.63 కోట్ల విలువైన గంజాయి స్వాధీనం

కొత్తగూడెం క్రైం, ఏప్రిల్ 12 - ప్రభాతవార్త:

విశ్వసనీయ సమాచారం మేరకు కొత్తగూడెం వన్‌టౌన్ పోలీసులు, సీసీఎస్ పోలీసులు సంయుక్తంగా వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని



2వ పేజీలో...

## ఆయిల్‌ఫెడ్‌పై కేసు నమోదు

**(మొదటి పేజీ తరువాయి..)**

ఆర్‌ఓ-బిహెచ్‌యువి/ఆర్‌యు-3 (ఎస్‌టి ఫార్మ్స్ పేరుతో) రిజిస్టరయింది. ఐతే ఈ అంశం ఇప్పటికే హైకోర్టు సింగిల్ బెంచ్‌మీద ఫెడరేషన్‌కి అనుకూలమైంది. రిట్ అప్పీల్ తొలితీర్పుని సమర్థించింది. తెలంగాణా అయిల్‌ఫెడ్ అశ్వారావుపేట జోన్ ఆయిల్‌పాం గ్రోయర్స్ అసోసియేషన్ వారు దాఖలు చేసిన రిట్లు ఈవిధంగా వీరి వాదనకు విరుద్ధంగా కొట్టివేయబడ్డాయి. సుప్రీంలో ఎస్‌ఎల్‌పి సయితం ఉపశమనం ఇవ్వలేదు.

**ఈ రెండు "ప్రే" లు ఒకటేనా ?**

అశ్వారావుపేట జోన్ ఆయిల్‌పాం గ్రోయర్స్ వేసిన రిట్ పిటిషన్లోని అంశాలూ.,ప్రస్తుత కారం శ్రీరాములు పేర్కొన్నదీ ఒకటేనా అనేది చర్చిద్దాం. కొట్టివేయబడ్డ రిట్‌పిటిషన్లలో వాళ్ళు అన్నదేమంటే.,ఆయిల్‌పాం ఏక్ట్ ప్రకారం జోనల్ ఏరియాలు నోటిఫై చేయబడతాయని, ఎఫ్‌ఎఫ్‌బి కొనుగోళ్లు ఈ పరిధిలోనే జరగాలని, నిబంధనలను అతిక్రమించారని తమ అఫిడవిట్లో ప్రధానంగా ప్రస్తావించారు. దీనికి టిఎస్ ఆయిల్‌ఫెడ్ కౌంటర్ చేస్తూ.,తెలంగాణా భూభాగంలోని ముడి పామాయిల్ అడ్డగోలుగా అశ్వారావుపేట-దమ్మపేట ల పొరుగునున్న ఆంధ్రా ప్రైవేటు ఫ్యాక్టరీలకు తరలిపోతున్న క్రమంలో, దాన్ని ప్రొటెక్ట్ చేసుకునేందుకు ముందస్తు ఏర్పాట్లలో భాగమని, తెలంగాణా లోని ప్రాసెసింగ్ యూనిట్ల మనుగడ, తద్వారా ఇక్కడి రైతుల ప్రయోజనాలను కాపాడటం తమ ప్రధాన కర్తవ్యమని విజయవంతంగా వాదించింది. హైకోర్టు సింగిల్ బెంచ్ దీన్నే విశ్వసించింది.,రిట్‌అప్పీల్లో డివిజన్ బెంచ్ సమర్థించింది. ఇది ఎఫ్‌ఎఫ్‌బి సమకూర్చుకొనడం, ఫ్యాక్టరీలు మూతపడకుండా కాపాడుకోవడం అనే కోణంలోనే కనిపిస్తుంది. ఐతే కారం శ్రీరాములు ఫిర్యాదు ఈ అత్యున్నత న్యాయస్థానపు తుదితీర్పు పరిధిలోకే వస్తుందా లేదా అనేది న్యాయనిపుణులు తేల్చాల్సిన అంశం. కాకపోతే పరిధి దాటి కొనుగోళ్ళు చేశారని గ్రోయర్స్ అసోసియేషన్ వాదిస్తే.,ఆ కొనుగోళ్ళు ఫెడరేషన్ మనుగడకోసమని సమాఖ్య సమర్థించుకుంటే ఈరెండు అంశాలమీదనే అత్యున్నత న్యాయస్థానం దృష్టిపెట్టి తీర్పులివ్వడం జరిగింది. కాగా తాజా ఎన్‌సిఎస్‌టి రిజిస్టర్‌చేసిన ఫిర్యాదులో మాత్రం అసలు కొనుగోళ్ళే "ఫేక్" అనే కొత్తవాదన లేవనెత్తినందున పర్యవసానాలు ఎటువెళతాయో ఇప్పుడే చెప్పలేం. పూర్వపు రిట్‌పిటిషన్ల తీర్పులు దీనిపై ప్రభావం చూపుతాయా లేదా అనే దానిపైనే ఇది ఆధారపడి ఉంటుంది.

**"రెస్‌జ్యుటికట" సూత్రం వర్తిస్తుందా**

మన భారతీయ పౌరశిక్షాస్మృతిలో (సిపిసి) "ప్రిన్సిపుల్‌ఆఫ్ రెస్‌జ్యుడికటా" అనే సూత్రం ఉంది. సెక్షన్ 11 ఆఫ్‌ది కోడాఫ్‌సివిల్ ప్రొసీజర్ 1908 లో దీన్ని పౌరులు వాడుకుంటారు. ఇదేమంటే ఏదేని ఒక అంశం ట్రయల్‌కోర్టులో పూర్తిస్థాయి విచారణ (ఫుల్‌ప్లెడ్జ్ ట్రయల్) జరిగి, మెరిట్ ఆధారంగా తీర్పు వెలువరింపబడిన (లీగల్‌ఎండ్) పరిస్థితుల్లో., తిరిగి ఇదే అంశంమీద మరో కోర్టులో తాజా లిటిగేషన్ దాఖలు చేయడానికి వీల్లేదు. ఓడినవారు అప్పీల్‌కి వెళ్ళాలి తప్పా.,సేమ్ కాజాఫ్‌ఏక్షన్ తీసుకుని మళ్ళీ ట్రయల్‌కోర్టుని ఆశ్రయించినప్పుడు అది ప్రిన్సిపుల్‌ఆఫ్ రెస్‌జ్యుడికట కిందకి వస్తుంది. ప్రతివాదులు దీన్ని నిరూపిస్తే సూట్ లేదా రిట్ లు విచారణ లేకుండానే డిస్మిస్ చేయబడతాయి. అనవసర లిటిగేషన్లు తద్వారా కోర్టుల సమయం వృధా కాకుండా చట్టంలో ఈ నిబంధన పెట్టారు. ఐతే సేమ్‌కాజాఫ్ ఏక్షన్ అండ్ సేమ్ పార్టీస్ అనే వివరణ ఇందులో పొందుపరిచారు. కాబట్టి తాజా ఫిర్యాదులో పార్టీలు మారారు. కాజాఫ్‌ఏక్షన్ కూడా మరి మారినట్టా కాదా అనేది ఈ ప్రాథమిక స్థితిలో మనం నిర్ధారించడానికి వీల్లేదు. ఎందుకంటే దీనిపై ఇప్పటికే అత్యున్నతన్యాయస్థానాలు టిఎస్ ఆయిల్‌ఫెడ్‌కి అనుకూలంగా తీర్పులిచ్చిన విషయాన్ని మరచిపోరాదు.

## రూ.3.63 కోట్ల విలువైన గంజాయి స్వాధీనం

**(మొదటి పేజీ తరువాయి..)**

శేసగిరి నగర్ వద్ద నిర్వహించిన వాహన తనిఖీల్లో యూపీ 82 ఏ టీ 9894 నంబర్ గల లారీని ఆపి పరిశీలించగా అందులో 727.360 కిలోల నిషేదిత గంజాయి ఉన్నట్లు గుర్తించారు. సుమారు రూ.3.63 కోట్ల విలువైన గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ఆగ్రా జిల్లాకు చెందిన శివమ్ గుప్తా, అదే ప్రాంతానికి చెందిన డ్రైవర్ బూరీసింగ్‌లతో పాటు రవికుమార్ పట్టుకున్నారు. ఈ నెల 8వ తేదీన నగదును ఇచ్చి అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలంలోని తులసిపాక మండలంలోని అటవీ ప్రాంతంలో గంజాయిని లోడ్ చేసుకొని రావాల్సిందిగా చెప్పి పంపాడు. 10వ తేదీన వీరు ఇరువురు తులసిపాక చేరుకొని అక్కడ ఏడుగురి వద్ద 727.360 కేజీల గంజాయిని లారీ క్యాబిన్‌కు, ట్రక్కు మధ్య భాగంలో ఎవరికీ కనపడకుండా ఒక చాంబర్ లాగా తయారు చేసి అందులో అమర్చుకొని తిరిగి భద్రాచలం, ఖమ్మం, హైదరాబాద్ మీదుగా ఆగ్రాకు నిషేదిత గంజాయిని తరలిస్తున్నారనే సమాచారం అందింది. దీంతో పోలీసులు వాహన తనిఖీల్లో పట్టుకున్నారు. చాకచక్యంగా పట్టుకున్న కొత్తగూడెం వన్‌టౌన్ సీఐ కరుణాకర్, ఎస్సై విజయ, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ రమాకాంత్, ఎస్సైలు ప్రవీణ్, రామారావు, సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

# వైభవంగా తిరుకల్యాణోత్సవం

*హుజూర్‌నగర్ రూరల్, ,ప్రభాతవార్త:*

మండలంలోని బూరుగడ్డ లోని శ్రీ శాల్మలీకంద ఆదివరాహ లక్ష్మీనృసింహ వేణుగోపాలస్వామి దేవస్థానం లో జరుగుతున్న బ్రహ్మోత్సవాలు ఐదవరోజు శనివారం విశేషంగా కొనసాగాయి. కార్యక్రమాలలో భాగంగా ప్రభాతవేళ స్వయంభువులను సుప్రభాతంతో మేల్కొలిపిన అర్చకులు నిజాభిషేకం, నిత్యార్చనలు నిర్వహించారు. కళ్యాణోత్సవంలో భాగంగా ధ్వజారోహణ, యజ్ఞశాల ప్రవేశము, అగ్ని ప్రతిష్ఠ, గరుడహోమం,





నిత్యపూర్ణాహుతి, బలిహరణం జరిపారు. ఆంజనేయస్వామి కి సహస్రనామార్చన చేపట్టి భక్తులకు స్వామిదర్శనం కల్పించారు. సాయంత్రం భేరీపూజ కార్యక్రమం, దేవతాహ్వానము, నిత్యహోమం, పూర్ణాహుతి, బలిహరణం నిర్వహించారు. అర్చకులు ఉత్సవ మూర్తులను దివ్యమనోహరంగా అలంకరించి కల్యాణోత్సవ సేవ నిర్వహించారు. రాత్రి10గంటలకు శ్రీ వేణుగోపాలస్వామి రుక్మిణి, సత్యభామ సమేతముగా గోదాదేవి పల్లకి సేవతో ఎదుర్కోళ్ళు కార్యక్రమం రంజింపచేశారు. అనంతరం కల్యాణ మండపంలో స్వామి, అమ్మవార్లను వేంచేసి కల్యాణతంతు జరిపించారు. ఈ కార్యక్రమంలో ఆలయచైర్మన్ యరగాని గురువయ్య, ధర్మకర్తలు, గంధం అంజయ్య, తిపిరిశెట్టి హరీష్‌కుమార్, వేముల నరసింహారావు, కోలా కృష్ణప్రసాద్, పెనుబెల్లి హనుమంతరావు, మేరిగ కవిత, ఈవోఎంపీ లక్ష్మణరావు, ముడుంబై పవన్ కుమారాచార్యులు, ముడుంబై వెంకటరామానుజాచార్యులు, సప్తగిరి ఆచార్యులు, ముడుంబై శ్రీనివాసచార్యులు. ముడుంబై అనంతచార్యులు. ముడుంబై మోహనాచార్యులు. ముడుంబై



లక్ష్మీనాధాచార్యులు, ఆలయఅర్చకులు ముడుంబై హరీష్ కుమారాచార్యులు, ముడుంబై రంగాచార్యులు, పరావస్తు శ్రీనివాసాచార్యులు , భక్తులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నిరక్ష్యం నీడలో రెవెన్యూ వ్యవస్థ

**(మొదటి పేజీ తరువాయి..)**

సంవత్సరాలకు ఒకసారి కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు అందులో వివరాలు నవీకరించాల్సి ఉంటుంది. చిన్న పిల్లలను చేర్చడం, చనిపోయిన వారి పేర్లను తొలగించాలి. అప్పుడే పథకాలకు ఎంత మంది అర్హులు వంటి విషయాలు తెలుస్తాయి. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ బియ్యం అందించాలని ప్రభుత్వ లక్ష్యానికి అధికారుల నిరక్ష్యం ప్రభుత్వంపై భారంగా మారింది. అయితే మండలంలో రేషన్ కార్డుల వ్యవహారం అస్తవ్యస్తంగా మారింది మండలంలో 41గ్రామపంచాయతీలోప్రస్తుతం 31971 రేషన్ కార్డుల ద్వారా 35391 మంది లబ్ధి పొందుతున్నారు. ఏ ఎఫ్ ఎస్ సి క్రింద 1156 రేషన్ కార్డులతో 3408 రేషన్ తీసుకుంటున్నారు. కాగా 10 శాతం కార్డులకు ఇప్పటివరకు ఈ కేవైసీ నమోదు కానట్టు తెలుస్తుంది. 10 సంవత్సరాలకు పైగా చనిపోయిన వ్యక్తులు ప్రస్తుతం ఉద్యోగాలు పొందిన వారు పేర్లు తొలగించకపోవడంతో రేషన్ బియ్యం దుర్వినియోగం అవుతున్నట్లు స్పష్టమవుతుంది. పలు గ్రామాల్లో ఇటీవల ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన వ్యక్తులు తమ పేర్లు రేషన్ కార్డులలో కొనసాగుతూ ఉండటం విస్మయం కలిగిస్తుంది. ఈ విషయం అధికారులకు తెలిసిన చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. . ఒక రేషన్ షాప్ డీలరు మా పరిధిలో 96 మంది పేర్లు తొలగించాలని తెలిపిన ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం ఇదే పరిస్థితి అనేక గ్రామపంచాయతీలలో నెలకొంది. ఈ విషయంలో ప్రభుత్వంపై ఆర్థిక భారం అధికంగా పడుతుంది. రేషన్ కార్డు ల వ్యవహారంలో రెవెన్యూ వ్యవస్థ నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తుండటం తెలుస్తుంది. ఇకపోతే ఇటీవల రేషన్ కార్డులో యాడ్ చేసిన జాబితాను పరిశీలిస్తే గందరగోళంగా మారిందిరాష్ట్ర ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల నమోదుతో పాటు పాత కార్డుల సవరణలో కుటుంబ సభ్యుల పేర్లు నమోదుకు వెసులుబాటు కల్పించింది.. ఇందులోభాగంగా ప్రజలు తమ పేర్లు నమోదు కొరకు ప్రజాపాలన, గ్రామసభల్లో, మీసేవ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకున్నారు. అయితే కార్డులో తమ వారి పేర్లు బదులు సంబంధం లేని పేర్లు నమోదు అయ్యాయి. ఒక కుటుంబానికి సంబంధించిన కార్డులో సంబంధం లేని వ్యక్తుల పేర్లు, ఒక కార్డులో వారికి సంబంధించి వేరే మండలానికి చెందిన కుమార్తె పిల్లల పేర్లు, నమోదయ్యాయి. మరో వ్యక్తి కొత్త కార్డు కోసం దరఖాస్తు చేసుకోగ అతని పేరు వేరే గ్రామంలో ఉంటున్న తన అత్తమామల కార్డులో నమోదయ్యాయి. దీంతో అనేకమంది రేషన్ కార్డు లబ్ధిదారులు ఆందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు చనిపోయిన వ్యక్తుల పేర్లు తొలగించడంతోపాటు అర్హులైన లబ్ధిదారులకు న్యాయం జరిగేలా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అదేవిధంగా నూతనంగా కార్డులలో యాడ్ అయిన పేర్ల విషయంలో నెలకొన్న సమస్యను తొలగించేలా చర్యలు

## ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్

**చర్ల, ప్రభాతవార్త :**

ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లా ఇంద్రావతి నది అటవీ ప్రాంతంలో శనివారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మావోయిస్టులు మృతిచెందారు. మృతుల్లో మట్వాడ ఎల్‌వోఎస్ కమాండర్ ఏరియా కమిటీ మెంబర్ పూనెం అనిల్ మృతిచెందారు. మరో ఇద్దరి మృతదేహాలను గుర్తించాల్సి ఉంది. ఎన్‌కౌంటర్ ప్రాంతంలో 12 బోర్ రైఫిల్ యొక్క ముక్కలు, సింగిల్ షాట్ రైఫిల్స్, పేలుడు పదార్థాలు, ఇతర ఆయుధాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌పై బీజాపూర్ జిల్లా ఎస్పీ డా.జితేందర్‌కుమార్‌యాదవ్ మాట్లాడుతూ ... ఇంద్రావతి నది అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారని నిఘా వర్గాల సమాచారం మేరకు బీజాపూర్ డీఆర్‌జీ, దంతెవాడ ఎస్టీఎఫ్, కోబ్రా బలగాలు సంయుక్తంగా ఆపరేషన్ చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ ఎన్‌కైంటర్‌లో అంబేలి పేలుడు సూత్రదారి పూనెం అనిల్ మృతిచెందాడని తెలిపారు. ఇతనిపై రూ.5లక్షల రివార్డు ఉందన్నారు. 2025 సంవత్సరంలో భద్రతా బలగాలు చేపట్టిన ఆపరేషన్‌లో ఇప్పటి వరకు జిల్లాలో 86 మంది హార్డ్‌కోర్ మావోయిస్టులు మృతిచెందారని, వివిధ పోలీసు స్టేషన్‌ల పరిధిలో 173 మందిని అరెస్టు చేశామని, మరో 179 మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారన్నారు. ఎన్‌కౌంటర్ అనంతరం ఘటన ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతుందని అన్నారు.

## 51 కేజీల గంజాయి పట్టివేత

**పాల్వంచ క్రైం, ఏప్రిల్ 12 - ప్రభాతవార్త:**

ఒరిస్సా రాష్ట్రం మల్కాన్ గిరి నుండి మహారాష్ట్ర పూణేకు మహేంద్ర కారులో అక్రమంగా తరలిస్తున్న 51 కేజీల గంజాయిని పాల్వంచలో ఖమ్మం ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు పట్టుకున్నారు. ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకొని వారి వద్ద 28 లక్షల విలువ గల 51 కేజీల గంజాయి, మూడు సెల్ ఫోన్లు, మహేంద్ర కారును స్వాధీనం చేసుకున్న ఎక్సైజ్ పోలీసులు విచారణ ముమ్మరం చేశారు.

# మహనీయుల ఆశయాల సాధనకు మొదటి అడుగు సత్ప్రవర్తన

## డి.ఎస్.పి కె శివరాం రెడ్డి.



**నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 12** యువత సన్మార్గంలో నడుస్తూ త్యాగధనుల ఆశయాల సాధనకు కృషి చేయాలని సూచించారు నల్లగొండ డిఎస్‌పి కె.శివరాంరెడ్డి. శనివారం మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో మహ నీయుల జయంతి ఉత్సవాల రెండవ రోజు డ్రగ్స్ నివారణ మరియు కెరీర్ గైడెన్స్ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఎస్సీ ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో డా॥మదిలేటి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి నల్లగొండ డి.ఎస్.పి.కె శివరాం రెడ్డి, కాకతీయ విశ్వవిద్యాలయం విశ్రాంత ఆచార్యులు నరసింహారావు ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రసంగించారు. డీఎస్పీ శివరాం రెడ్డి మాట్లాడుతూ అనేక సామాజిక రుగ్మతలకు వ్యక్తిగత క్రమశిక్షణ లేమి మరియు స్పష్టమైన లక్ష్యాలు లేకపోవడం అన్నారు. బాధ్యతాయుత మైన పౌరులుగా తమ స్వీయ సంరక్షణతో పాటు దేశ సామాజిక రాజకీయ సాంస్కృతిక అంశాలలో ప్రగతిశీల క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు. యువత మత్తు పదార్థాలకు సైబర్ క్రైమ్‌కు,లింగ వివక్షలు హింసకు వ్యతిరేక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని సూచించారు. కాకతీయ విశ్రాంత ఆచార్యులు నర్సింగరావు మాట్లాడుతూ ఉపాధి అవకాశాల వేటలో విద్యార్థులు అధ్యయనం,గమనం వైఖరి,నైపుణ్యాలపై దృష్టి సారించాలని కోరారు.నిరంతర అధ్యయనం, క్రమశిక్షణ, కృతజ్ఞత భావనలు జీవితంలో భాగంగా ముందుకు సాగాలన్నారు.అనంతరం విద్యార్థులకు రంగోలి,క్విజ్,పెయింటింగ్,బాడీ పెయింటింగ్ అంశాలలో పోటీలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉత్సవాల చైర్మన్ ఆచార్య కొప్పుల అంజిరెడ్డి, డా శ్రీదేవి, ప్రిన్సిపాల్ డా కె ప్రేమ్సాగర్, సిహెచ్ సుధారాణి, అరుణ ప్రియ సిఓఈ డా ఉపేందర్రెడ్డి, ఆడిట్ సెల్ డైరెక్టర్ వై ప్రశాంతి, స్పోర్ట్స్ బోర్డు సెక్రటరీ డా హరీష్ కుమార్, మారం వెంకటరమణారెడ్డి, తదితర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# పెరిగిన గ్యాస్,పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే ఉపసంహరించాలి

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఎప్రిల్ 12*



కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ బండపై రూ.50ని వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి నారీ ఐలయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం రోజున నార్కట్ పల్లి మండలం లోని దాసరిగూడెం గ్రామం లో జరిగిన వ్యవసాయ కూలీల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ ధర 50 రూపాయలు పెంచడం మూలంగా గ్యాస్ ధర 876 రూపాయల నుండి 905 రూపాయలకు పెరగడం జరిగింది.దీని మూలంగా పేద, మధ్యతరగతి ప్రజలపై తీరని భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 11 సంవత్సరాల నుండి పెట్రోల్, డీజిల్.,ధరలతో పాటు గ్యాస్ ధరను ఇష్టానుసారం పెంచడం వల్ల ప్రజలపై మోయలేని భారం పడిందని తెలిజేశారు. ఇప్పటికే అనేక రకాల నిత్యవసర వస్తువుల ధరలు పెరిగినవి పెరిగిన ధరలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలపై ములిగే నక్కపై తాటి పండు పడ్డ చందంగా ధరల మీద ధరల పెరిగి తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలపై గ్యాస్ ధరలు మోపటం దారుణ మని , విమర్శించారు.అంతర్జాతీయ వ్యాప్తంగా ఆయిల్ ధరలు తగ్గుముఖం పట్టినప్పటికీ దానికి అనుగుణంగా పెట్రోల్,డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాల్సిన మోడీ ప్రభుత్వం ఆయిల్ కంపెనీల లాభాల కోసం ప్రజలపై భారాలు మోపుతుందని ఆరోపించారు. జఆరవారాలుగా వారాలుగా, పనిచేసిన ఉపాధి కూలీలకు వేతనాలు రాకపోవడంతో ఇబ్బంది పడుతున్నారని అలాగే పని చేసే చోట నీరు నీడ గ్రామ పంచాయతీల ద్వారా కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించిన పంచాయతీ అధికారులు శ్రద్ధ చూపటం లేదని తీవ్ర ఎండలకు అనేక మంది కూలీలు వడదెబ్బకు గురవుతున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెరుకు పెద్దలు మండల కార్యదర్శి దండు నాగరాజు.ఉపాధి కార్మిక సంఘం గ్రామ అధ్యక్షులు పరస పద్మ. కార్యదర్శి గుండాల రాములు. గ్రామ నాయకులు గున్న నర్సిరెడ్డి పనస ధనమ్మ మిరియాల రమ్య. అచ్చిన రాములు. దైవ సునీత.నంద్యాల రాణి. నంద్యాల మంజుల. మిరియాల జానమ్మ. కొంపల్లి పద్మ. పనస ధనలక్ష్మి. ఉప్పుల యశోదమ. తదితరులు పాల్గొన్నారు.

# చెర్వుగట్టు రామలింగేశ్వరుని మాస కళ్యాణం



క్షేత్రపాలకుని సన్నిధిలో ఆకు పూజ



**నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఎప్రిల్ 12** ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వరుని సన్నిధిలో శనివారం పౌర్ణమి తిథిని పురస్కరించుకుని స్వామి వారి మహా మండపంలో స్వామి అమ్మవార్ల మాస కళ్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.కళ్యాణ క్రతువులను వివరిస్తూ ఆలయ ప్రధానార్చకులు పోతులపాటి రామ లింగేశ్వర శర్మ మరియు అర్చక బృందం సభ్యులు భక్తులకు వివరిస్తూ కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. అత్యతం భక్తి శ్రద్ధలతో శివ పంచాక్షరి నామ స్మరణల మధ్య స్వామి వారి కళ్యాణంను నిర్వహించారు. శనివారం కలిసి రావడంతో ఆలయ ప్రాంగణంలోని క్షేత్ర పాలకుడు ఆంజనేయస్వామి ఉపాలయంలో ఆకుపూజ నిర్వ హించారు. ప్రతి నెల అమావాస్య రోజులన ప్రత్యేక పూజలు,లక్ష పుష్పార్చన, పౌర్ణమి రోజున మాసకళ్యాణోత్సవాలను ఘనంగా నిర్వ హిస్తారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తమ మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మహా అన్నప్రసాద వితరణ

**నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఎప్రిల్ 12** పట్టణ కేంద్రంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో ప్రతి పౌర్ణమి, అమావాస్య రోజులలో ఆలయంలోని పరమేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించడమే కాకుండా దాతల సహకారంతో మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో భాగంగా శనివారం పౌర్ణమి రోజు పురస్క రించుకొని స్వామి వారి సన్నిధిలో స్వామివారి మహా అన్న ప్రసాదం కార్యక్రమాన్ని దాతలు గుంటోజు బ్రహ్మచారి ధర్మపత్ని అనసూర్య వారి కుటుంబ సభ్యులు గుంటోజు రమేష్ ధర్మపత్ని సౌజన్యలసహకారంతో ఆలయ ప్రాంగణంలోని భక్షజనశాలలో ఏర్పాటు చేశారు.వారిదాతృత్వం పట్లకృతజ్ఞతుల తెలుపుతూ స్వామి వారి దివ్య ఆశీస్సులు వారికి ఎల్లవేళలాకలగాలని ఆలయ కమిటి కోరుకున్నారు. మహాఅన్నప్రసాద వితరణ కార్యక్రమానికి దాతలు విరివిగా సహకరించాలని కోరారు. కార్యక్రమంలో అర్చకులు ఉత్తరపల్లి అనంతాచార్యులు, ఆలయ కమిటి సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## 51 కేజీల గంజాయి పట్టువేతి

పాల్వంచ క్రైం, ఏప్రిల్ 12 – ప్రభాతవార్త:



ఒరిస్సా రాష్ట్రం మల్కాన్ గిరి నుండి మహారాష్ట్ర పూణేకు మహేంద్ర కారులో అక్రమంగా తరలిస్తున్న 51 కేజీల గంజాయిని పాల్వంచలో ఖమ్మం ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు పట్టుకున్నారు. ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకొని వారి వద్ద 28 లక్షల విలువ గల 51 కేజీల గంజాయి, మూడు సెల్ ఫోన్లు, మహేంద్ర కారును స్వాధీనం చేసుకున్న ఎక్సైజ్ పోలీసులు విచారణ ముమ్మరం చేశారు.

## తగలబడిన పాతకార్లు...

పాల్వంచ క్రైం, ఏప్రిల్ 12 – ప్రభాతవార్త:



పాల్వంచ తెలంగాణ నగర్ సమీపంలో ఓ స్క్రాప్ దుకాణంలో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది.స్క్రాప్‌కు వేసిన సుమారు 10 కార్లు అగ్నికి ఆముతయ్యాయి. వెంటనే ఫైర్ ఇంజన్‌తో మంటలను ఫైర్ సిబ్బంది అదుపు చేశారు. ఎటువంటి అనుమతులు లేకుండా పాల్వంచలో విచ్చలవిడిగా స్క్రాప్ దుకాణాలు ఏర్పాటు కావడంతో పాటు అక్కడ ఎలాంటి అగ్ని నివారణ తీసుకోకపోవడవంతో ఇలాంటి సంఘటనలు పునరావృతం అవుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఏ ఒక్క స్క్రాప్ దుకాణానికి ఫైర్ సేఫ్టీ లేకపోవడం గమనార్హం..అధికారుల ఉదాసీనతతో స్క్రాప్ వ్యాపారస్తులు రెచ్చిపోతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

## చెట్టుకు ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య




దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

ఒక వ్యక్తి చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం దుమ్ముగూడెం మండలం సున్నంబట్టి గ్రామశివారులో వెలుగు చూసింది. ఈ సందర్భంగా దుమ్ముగూడెం సీఐ అశోక్‌బాబు తెలిపిన వివరాల ప్రకారం .. మృతుడు దున్న రాజు (50)గా గుర్తించడం జరిగిందని, గత ఆరు నెలల క్రితం ఇతని భార్య అయిన ఖాదరమ్మ క్యాన్సర్ వ్యాధితో మరణించిందని, అప్పటి నుంచి మనస్థాపానికి గురైన దున్న రాజు మద్యానికి బానిసై మనోవేదన చెందేవాడని, ఇటీవల ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించగా చుట్టుపక్కల వారు ఆపినట్లు తన కుమారుడు తెలిపిన ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. ఎప్పటిలాగానే శుక్రవారం రాత్రి 10 గంటల సమయంలో సున్నంబట్టి గ్రామశివారులో ఉన్న గోదావరి నదికి చేపలు పట్టడానికి వెళ్ళిన దున్న రాజు ఒక చెట్టు కొమ్మకు ఉరి వేసుకుని వేలాడుతూ చనిపోయి కనిపించడంతో స్థానికుల సమాచారం మేరకు సంఘటన స్థలానికి చేరుకుని శవ పంచనామా నిర్వహించి మృతదేహాన్ని శవ పరీక్ష నిమిత్తం భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించడం జరిగిందని అన్నారు. కాగా మృతుడికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉండగా వారందరికి పెండ్లిళ్ళు అయ్యాయి.

# ఏప్రిల్ 23లోపు ప్రభుత్వ పాఠశాలలో అప్పగించిన పనులు పూర్తి చేయాలి

**-బెక్కంటి శ్రీనివాసరావు**



దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

శనివారం నర్సాపురం కాంప్లెక్స్ పరిధిలోని మండల ప్రాథమికోన్నత పాఠశాల సీతారాంపురంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు బెక్కంటి శ్రీనివాస్ రావు అధ్యక్షతన ఉపాధ్యాయుల సమావేశం జరిగింది. శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో కొత్తగూడెం ఆనందగనిలో జిల్లా స్థాయి వార్షిక సమావేశ మందిరంలో జరిగిన పలు అంశాలను ఉపాధ్యాయులకు వివరించి ఎట్టి పరిస్థితుల్లోనూ ..ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు కోసం తల్లిదండ్రులతో చర్చించి విద్యార్థుల సంసిద్ధత కార్యక్రమాన్ని నిర్వహించి ప్రతి అంశాన్ని అంకితభావంతో పూర్తి చేయాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. ఎస్ఏ2 ఎగ్జామ్ అయిపోగానే వెంటనే పేపర్స్ ని దిద్ది మార్క్స్ రిజిస్టర్ లో అప్డేట్ చేసి రిజల్ట్ షీట్ తయారు చేసి ఆన్లైన్లో అప్డేట్ చేయాలని, ఫ్యామిలీ సర్వే పూర్తి చేసి విలేజ్ ఎడ్యుకేషన్ రిజిస్టర్ అప్డేట్ చేయలని, టార్గెట్టెడ్ 5+ పిల్లల లిస్ట్ తయారు చేయాలని, బడి బయట పిల్లలు ఉంటే లిస్ట్ తయారు చేయాలని, టార్గెటెడ్ పిల్లల పేరెంట్స్ ని కలిసి అడ్మిషన్స్ అడగాలని, ఎండిఎం వంట పాత్రలు మీకు అందినవి వాటిని కూడా స్టాక్ రిజిస్టర్లో ఎంట్రీ చేయాలని సూచించారు. మీ పాఠశాలలో 3,4,5 తరగతుల ప్రతి విద్యార్థికి జిల్లా కలెక్టర్ చొరవతో ఐటీసిపిఎస్పిడి సారపాక తరుపున రెండు నోట్ బుక్స్ రెండు రోజుల్లో అందించడం జరుగుతుందని, సమ్మర్ హాలిడేస్లో ఆ రెండు నోట్ బుక్స్లో ..ప్రతి రోజు రెండు పేజీలు తెలుగు, రెండు పేజీలు ఇంగ్లీష్, హ్యాండ్ రైటింగ్ రాయించే విధంగా చూడాలని ఆదేశించారు. మూడో తరగతి పూర్తి చేసిన వారికి గత సంవత్సరం వినియోగించిన నాలుగో తరగతి తెలుగు, ఇంగ్లీష్ పుస్తకాలు, నాలుగో తరగతి పూర్తి చేసిన వారికి గత సంవత్సరం వినియోగించిన ఐదు తరగతి తెలుగు ఇంగ్లీష్ పుస్తకాలు, ఐదో తరగతి పూర్తి చేసిన వారికి అవకాశం ఉంటే మీకు సమీప ఉన్నత పాఠశాలలో ఆరో తరగతి పాఠ్యపుస్తకాలు ఇవ్వాలని, లేనిపక్షంలో గ్రంథాలయంలోని పుస్తకాలు ఇవ్వాలని తెలిపారు. మీకు ఇచ్చిన రెండు నోట్ పుస్తకాలను ఎట్టి పరిస్థితుల్లో 23.4.25న పీటీఎం పెట్టి తల్లిదండ్రుల సమక్షంలో పిల్లలకు అందించాలని, విద్యార్థులకు ప్రగతి పత్రాలను అందించాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాలు జారీ చేశారని అన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీపై ప్రతి ఉపాధ్యాయుడు ఆన్లైన్లో స్వచ్ఛందంగా కోర్సు పూర్తిచేసి రీఓపెనింగ్కి పాఠశాలకు హాజరై విద్యార్థులలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీ పై మీరు నేర్చుకున్న అంశాలను విద్యార్థులకు ఖచ్చితంగా తెలియజేయాలని, తదితర సూచనలు చేశారు. ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని టి.సుజాత తో పాటు ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులు పి.సునీత, వరలక్ష్మిదేవి, బి.శ్రీనివాస్, టి.చిన్నక్క పాల్గొన్నారు.




# ఘనంగా ముగిసిన సారపాక ముత్యాలమ్మ జాతర

**-పూనకాల తన్మయత్వంతో పులకరించిన భక్తులు**

**-శాస్త్రోక్తంగా జరిగిన అమ్మవారి ప్రత్యేక పూజలు**



సారపాక, ప్రభాతవార్త :

బూర్గంపాడు మండలం సారపాక ముత్యాల మ్మ పేటలో కొలువైన ముత్యాలమ్మ అమ్మవారి జాతరలు శనివారం ఘనంగా ముగిశాయి. గత మూడు రోజులుగా శాస్త్రోక్తంగా జరిగిన ఈ పూజల్లో భక్తులు అమ్మవారికి బోనాలు సైతం సమర్పించుకున్నారు. సాయంత్రం జరిగిన అమ్మవారి ఊరేగింపులో ముత్యాలమ్మ పేట మొదలు కొని తాళ్ళగుమ్మూరు, మసీదు ఏరియా, గణేష్ కాలనీమీదుగా సారపాక ప్రధాన రహదారి మీదుగా ఆలయానికీ చేరుకున్న సమయంలో భక్తులు పూనకాలతో తనయత్వం చెందారు. మూడు రోజులు జరిగిన ఈ జాతరలో ఆలయకమిటీచే భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండ ఏర్పాట్లు చేశి మూడు రోజులు అన్నదానం నిర్వహించారు. ఈ జాతరలో ఆలయకమిటీ చేసిన ఏర్పాట్లపై పలువురు ప్రశంసించారు.



# ఆదివాసీలను బెదిరిద్దామనుకుంటే ఖబడ్దార్

**-పూనెం ప్రదీప్ కుమార్**



భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో అన్నదమ్ముల నివసిస్తున్న ప్రజల మధ్య చిచ్చుపెట్టేందుకు కొంతమంది గిరిజనేతర వ్యక్తులు, మైదాన ప్రాంత గిరిజన ప్రజలతో కలిసి గొడవలు సృష్టించేందుకు ప్రయత్నం చేస్తున్నారని అటువంటి గిరిజనేతర వ్యక్తులకు తగు విధంగా బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని మానవ హక్కుల పరిరక్షణ సంస్థ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, మానవత వాది పూనెం ప్రదీప్ కుమార్ శనివారం ఒక ప్రకటన ద్వారా హెచ్చరించారు. ఆదివాసి బిడ్డలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదుగుతూ ఉంటే ఓర్వలేని కొంతమంది అగ్రవర్ణ పెత్తందారులు తమ ఇష్టానుసారంగా మైదాన ప్రాంత గిరిజన ప్రజలను రెచ్చగొడుతూ వారిని దాడులకు ప్రోత్సహిస్తూ ఉండడం సబబు కాదని, అటువంటి వారిపట్ల ఆదివాసి సమాజం జాగ్రత్తగా మెసులుకొని వారికి తగు బుద్ధి చెప్పాలని ఆయన అన్నారు. భద్రాచలం పట్టణంలో ప్రతి పనిలో గిరిజనేత వ్య క్తులు పెత్తందారులుగా మారి ఆదివాసి ప్రజలపై పెత్తనం చలాయిస్తున్నారని అటువంటి వారిపై చట్టపరంగా పోరాడేందుకు సిద్ధమ అవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామపంచాయతీ ఆశీలు విషయంలో కొంతమంది గిరిజనేతర వ్యక్తులు కుట్రపూరితమైన పన్నాగం పన్నుతూ, ఆదివాసీలపై దాడులు చేసేందుకు పథకాలు రచిస్తున్నారని అటువంటి వారిని గమనిస్తున్నామని, ఆదివాసి చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని కోరితే వీరి బ్రతుకులు ఏమైతావో ఆలోచించుకోవాలని ఆయన అన్నారు. చట్ట విరుద్ధంగా కొంతమంది గిరిజనేతర వ్యక్తులు వందలాది బహుళ అంతస్తులు నిర్మాణాలు నిర్మిస్తూ ప్రజల ప్రాణాలు తీసుకుంటున్న మిన్నకుండా ఉండి చూస్తున్నందుకా ఆదివాసీ సమాజంపై దాడులు చేసేదని ఆయన ప్రశ్నించారు. త్వరలోనే ఏజెన్సీ ప్రాంత ఆదివాసి నాయకులు కార్యకర్తలతో కార్యాచరణ రూపొందించి అన్నదమ్ముల్లా కలిసిమెలిసి జీవనం సాగించే ఆదివాసి గిరిజనేతర ప్రజల పట్ల చిచ్చు పెడుతున్న కొంతమంది గిరిజనేతర వ్యక్తులపై పోరాటం సాగించేందుకు కార్యచరణ రూపొందిస్తామని, చట్ట విరుద్ధంగా నిర్మించిన ప్రతి ఆక్రమ బహుళ అంతస్తుల నిర్మాణాలపై చట్టపరంగా చర్యలు తీసుకునే వరకు పోరాడుతామని అందుకు సిద్ధంగా ఉండాలని ఆయన హెచ్చరించారు. అగ్రవర్ణ పెత్తనం చెలాయిస్తూ అహంకారపూరితంగా ప్రవర్తించే వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# కుంజా బొజ్జికు సీపీయం ఆధ్వర్యంలో ఘననివాళి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలం ములకపాడు సెంటర్ యలమంచి సీతారామయ్య భవనం లో సిపిఎం సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే అమర జీవి కామ్రేడ్ కుంజా బొజ్జి నాల్గవ వర్ధంతి సభ సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సభలో పార్టీ మండల కార్యదర్శి కారం పుల్లయ్య మాట్లాడుతూ ... కుంజా బొజ్జి పార్టీలో అత్యంత సుదీర్ఘమైన రాజకీయ ప్రస్థానం ఉందని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి మూడుసార్లు భద్రాచలం నియోజకవర్గం నుండి బుజ్జి ఎన్నికయ్యారు. ప్రతి జిల్లాలో ఏదో ఒక కార్యక్రమంలో పోరాటంలో ఆయన పాల్గొన్నారని గుర్తు చేశారు, ఆయనపై దాడులు జరిగినప్పటికీ నేను ఎత్తిన ఎర్ర జెండాను దించేది లేదు .. చంపిన నాకు భయం లేదు.. నేను అనారోగ్యాలతోనూ.. మరోరకంగానూ చనిపోతే వంద జెండాలు లేస్తాయి.. మీరు కాంగ్రెస్ వారు బెదిరిస్తున్నట్టుగా నన్ను చంపితే 10వేల జెండాలు లేస్తాయని .. ఆనాడు ఆయన పార్టీకి పూర్తిగా అండగా నిలిచిన గొప్ప వ్యక్తి అని అన్నారు. ఆయన మూడుసార్లు ఎమ్మెల్యే ఉన్నంతవరకు నిరంతరం ఆదివాసీల పక్షాన బడుగు బలహీన వర్గాల పక్షాన నిరంతరం వారి యొక్క సమస్యలు పరిష్కారం కోసం ఆందోళన పోరాటాలు చేసిన మహా నేత కుంజా బొజ్జి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మర్మం చంద్రయ్య, సిపిఎం నాయకులు బిల్లా ముత్యాలరావు, కల్లూరి శ్రీను, చంటి, నాగరాజు, లక్ష్మయ్య ఇంకా తదితరులు పాల్గొన్నారు.



# భద్రాచలం పట్టణ ఎస్సై విజయలక్ష్మి బదిలీ

**-నూతనంగా బాధ్యతలు చేపట్టనున్న ఇరువురు ఎస్సైలు**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



ఎస్సై స్వప్న

భద్రాచలం పట్టణ ఎస్సై -1గా విధులు నిర్వర్తిస్తున్న జీ.విజయలక్ష్మి బదిలీ అయ్యారు. ఆగష్టు 04,2023న భద్రాచలం అదనపు ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన ఈమె జూలై 13,2024న పట్టణ ఎస్సైగా పూర్తి బాధ్యతలు చేపట్టారు. విధి నిర్వహణలో పలువురు మన్ననలు పొందిన విజయలక్ష్మి శనివారం ఎస్సైల బదిలీలలో భాగంగా భద్రాద్రికొత్తగూడెం వీ.ఆర్కు బదిలీ చేసినట్లు జిల్లా ఎస్పీ రోహిత్రాజ్ ఉత్తర్వులు జారీ చేశారు. కాగా భద్రాచలం ఎస్సై -1గా వీ.ఆర్ భద్రాద్రికొత్తగూడెంలో విధులు నిర్వర్తిస్తున్న జీ.స్వప్న బాధ్యతలు చేపట్టనుండగా, ఎస్సై -2గా ఐటీ కోర్ భద్రాద్రికొత్తగూడెంలో విధులు నిర్వర్తిస్తున్న కే.శ్రావణ్కుమార్ బాధ్యతలు చేపట్టనున్నారు.



ఎస్సై విజయలక్ష్మి

# గావ్ చలో - బస్తీ చలో కార్యక్రమం విజయవంతం



భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భద్రాచలం 17వ వార్డులో నిర్వహించిన గావ్ చలో - బస్తీ చలో కార్య క్రమం విజయ వంతంగా ముగిసింది. బీజేపీ నేతలు ప్రజలను కలుసుకొని కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా, రేషన్ షాపు వద్ద గరీబ్ అన్నా కళ్యాణ్ యోజన పథకానికి సంబంధించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఫోటోతో కూడిన బోర్డును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కుంజా ధర్మా మాట్లాడుతూ ... కేంద్ర ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి లబ్ధిదారుడికి గరీబ్ అన్నా కళ్యాణ్ యోజన ద్వారా నెలకు 5 కేజీల ఉచిత బియ్యాన్ని సరఫరా చేస్తోందని, తెలంగాణ రాష్ట్రంలో 3.10 కోట్ల మందికి, దేశవ్యాప్తంగా 85 కోట్ల మందికి ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతోందని, కేంద్రం ఒక్కో కేజీకి రూ.40 ఖర్చు చేస్తోందని తెలియజేశారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం కేవలం 1 కేజీ సన్న బియ్యం మాత్రమే ఇస్తూ, మేమే ఇస్తున్నామని గొప్పలు చెప్పుకోవడం విడ్డూరమన్నారు. ఈ కార్యక్రమంలో 17వ వార్డు ఇంచార్జి సీనియర్ నాయకులు ములిశెట్టి రామ్ మోహన్ రావు, యువ మోర్చా నాయకుడు మునిశెట్టి నిఖిల్, అన్నం హరీష్, అన్నం సాయి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ స్పూర్తికి విఘాతం కలిగిస్తున్న కేంద్ర సర్కార్

- ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలను హరించివేస్తూ పాలన సాగిస్తున్న బీజేపీ
- దక్షిణాధి రాష్ట్రాలపై వివక్ష, విద్వేషాలు రెచ్చగొడుతున్న మతోన్మాద పాలకుల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- దళితులు, గిరిజనులు, మైనార్టీలు, మహిళలపై జరుగుతున్న దాడులను తిప్పికొట్టాలి
- మండల కేంద్రంలో మానవహారం నిర్మించి నిరసన గళం విప్పిన సీపీఐ
- సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా

కొత్తగూడెం/సుజాతనగర్, ఏప్రిల్ 12 - ప్రభాతవార్త:

భిన్న సంస్కృతులు, భిన్న జాతులు, భాషలు, మతాలు కార్బర్ల 147 కోట్ల మంది భారతీయులను ఒక్కతాటిపైకి తెచ్చిన మన రాజ్యంగ స్పూర్తికి విఘాతం కలిగిస్తూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పాలనా సాగిస్తోందని, పార్లమెంటులో ఉన్న మందబలంతో ఇష్టారాజ్యంగా వ్యవహారిస్తున్న కేంద్ర సర్కారుపై ప్రజలు తిరగబడితేనే ప్రజాస్వామ్యం రక్షించబడుతుంది సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. మార్చి 23 భగత్ సింగ్ వర్ధంతి నుంచి ఏప్రిల్ 14 డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వరకు సిపిఐ జాతీయ సమితి ఇచ్చిన దేశవ్యాపిత నిరసనల పిలుపులో భాగంగా సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని సుజాతనగర్ మండలం కేంద్రంలో పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్, సర్దార్ భగత్ సింగ్ చిత్రపాఠాలతో మండల కేంద్రంలో భారీ ప్రదర్శని నిర్వహించిన అనంతరం మానవాహారం చేపట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో సాబీర్ పాషా మాట్లాడుతూ కులం కన్న దేశం మిన్న అని భావించిన భగత్ సింగ్ త్రయం లాంటి అనేక మంది దేశ స్వాతంత్రం కోసం ప్రాణత్యాగం చేశారని, స్వేచ్ఛాయుత భారతావనికి దేశం గర్వించదగ్గ రాజ్యాంగాని డాక్టర్ అంబెద్కర్ అందించాడని అన్నారు. త్యాగధనుల ఆశయాలకు తూట్లు పొడుస్తూ, రాజ్యాంగాన్ని స్పూర్తికి విఘాతం కలిగిస్తూ బిజెపి వ్యవహరిస్తున్న తీరును ప్రజలు ఎండగట్టాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడ్డాయని, ప్రశ్నించిన వారిని నిర్బంధాలకు గురిచేస్తున్నారని ఆరోపించారు. సిబిఐ, ఈడీ, ఎన్నికల సంఘం తదితర రాజ్యాంగ సంస్థలను దుర్వినియోగం చేస్తున్నారని, సమాఖ్య స్పూర్తికి విఘాతం కలిగిస్తూ దక్షిణాది రాష్ట్రాలపై వివక్షత ప్రదర్శిస్తున్నారన్నారు. సవత్సరానికి కోటి ఉద్యోగాల హామీ ఏమైందని ప్రశ్నించారు. దళితులు, గిరిజనులు, బలహీన వర్గాలు, మైనార్టీలకు, మహిళలపై దాడులు ప్రమాదకర పరిస్థితుకు చేరుకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ట్రంప్ ఒత్తిళ్లకు తలొగ్గి దేశ సార్వభౌమత్వాన్ని మంటగలుపుతున్నారని, దేశంలోని సహజవనరులను, ప్రభుత్వ సంస్థలను, వ్యవసాయ రంగాన్ని, ప్రభుత్వ విద్యను కార్పొరేట్లకు దారాదత్తం చేస్తూ పేద, మధ్యతరగతి వర్గాలను రోడ్డుపాలు చేస్తున్నారని విమర్శించారు. పోరాడి సాధించుకున్న కార్మికుల హక్కులను సైతం యాజమాన్యాలకు అనుకూలంగా మార్చే దుశ్చర్యాలకు కేంద్రం పూనుకోవడం దుర్మార్గమన్నారు. ప్రజలు అప్రమత్తమై కేంద్ర చర్యలను తిప్పికొట్టి దేశాన్ని బిజెపి నుంచి రక్షించుకోవాలను కోరారు. కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధి, ప్రజలకు కావాల్సిన మోలిక వసతుల కల్పనకు శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అహర్నిశలు శ్రమిస్తున్నారని, అయన కృషికి రాజకీయాలకు అతీతంగా సహరించాలని, కొందరు రాజకీయ కుట్రలకు పాల్పడుతున్నారని వారికి ప్రజలే తగిన రీతిలో బుద్ది చెపుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు భూక్యా దస్రు, వాసిరెడ్డి మురళి, జి వీరాస్వామి, కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, ఎమ్ ధనలక్ష్మి, కొమారి హన్మంతరావు, జక్కుల రాములు, కె రత్నకుమారి, తాళ్ల వెంకటేశ్వర్ రావు, నాయకులు ధర్మరాజు, యూసుఫ్, నేరెళ్ల రమేష్, టి పాపారావు, గణేష్, గోవిందు, ఉపేందర్, దుర్గ, మల్లేష్, రసూల్, అంకూస్, కొమారి కృష్ణ, మురళి, సాపావట్ రవి, మాన్యా తదితరులు పాల్గొన్నారు.






# అంబేద్కర్ జయంతిని సమాజ చైతన్యానికి మార్గదర్శకంగా మార్చండి

- జేబీపీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు యెర్రా కామేష్

కొత్తగూడెం, ఏప్రిల్ 12 - ప్రభాతవార్త:

ఈ నెల 14న జరగనున్న డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను జయప్రదం చేయాలని జై భీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ కోరారు. శనివారం పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... అంబేద్కర్ జయంతి కేవలం ఒక వేడుకగా కాకుండా, సామాజిక న్యాయం, సమానత్వం, మానవీయ విలువల పోరాటానికి గుర్తుగా ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ భారతదేశ చరిత్రలో తిరుగులేని మహా నాయకుడని, ఆయన తన జీవితం మొత్తం వివక్షకు గురైన వర్గాల ఆకాంక్షలకు, హక్కుల కోసం పోరాటానికి అంకితమయ్యారు. రాజ్యాంగ నిర్మాతగా ఆయన వహించిన పాత్ర దేశానికి దారి చూపిందన్నారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ సమానత్వం ఆయన కల - అది నేడు కూడా శక్తివంతమైన మార్గదర్శకమని. ఏప్రిల్ 14న ఉదయం 10 గంటలకు కొత్తగూడెం పట్టణంలోని డా. బీ.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద జయంతి వేడుకలు ప్రారంభమవుతాయని. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీలు, ఎమ్మెల్యేలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్. వి. పాటిల్, జిల్లా ఎస్పీ బి. రోహిత్ రాజులు హాజరుకానున్నారని తెలిపారు. ఈవేడుకలకు న్యాయవాది మారపాక రమేష్ కుమార్ కన్వీనర్‌గా వ్యవహరిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో దళిత ప్రజా సంఘాలు, జేబీపీ, వివిధ పార్టీల నాయకులు, సామాజిక ఉద్యమకారులు, మహిళా నాయకురాళ్లు, విద్యార్థి సంఘాలు, ప్రజా ప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. డా. అంబేద్కర్ జీవితం ఓ మహాగాథ. అనేక అవమానాలను ఎదుర్కొంటూ, వాటిని జ్ఞానంగా మలచుకుని, కోట్ల మంది నిరుపేదలకు ఆశాకిరణంగా మారిన యోధుడు. ఆయన జయంతి మనం ఒక్కరోజు గౌరవించాల్సిన వేడుక మాత్రమే కాదు - అది మన జీవిత విధానమై మారాలని పిలుపుచ్చారు. అందరూ కలసికట్టుగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఘనవంతం చేయాలని, అంబేద్కర్ గారి ఆశయాలను ఆచరణలో పెట్టేందుకు తాము కట్టుబడి ఉన్నామని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో సాయి, నున్న శివ చౌదరి, వినయ్, బాబీ, ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు





# వనజీవి మృతికి సంతాపంగా మొక్క నాటి నివాళులర్పించిన విశ్వామిత్ర

లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 12 - ప్రభాతవార్త:

పర్యావరణ పరిరక్షణ కొరకు తన వంతు బాధ్యతగా కృషి చేస్తూ వాక్ ఫర్ ట్రీస్ కాన్సెప్ట్ తో ప్రతిరోజు మొక్కలు నాటుతున్న చిరంజీవి మూడు విశ్వామిత్ర చౌహాన్ ఈరోజు పద్మశ్రీ వనజీవి రామయ్య గారి మృతికి సంతాపంగా కొత్తగూడెం లో గల అటవీ అభివృద్ధి సంస్థ కార్యాలయ ఆవరణంలో ప్రకృతి ప్రేమికులు పతాంజలి యోగ గురువు పట్టాభి రామారావు గారితో మరియు హరినాథ్ గారితో ప్రకృతి వైద్యులు బండి విజయ్ గారితో కలిసి మామిడి మొక్కలు నాటి ఘనమైన నివాళులు అర్పించారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# మా జీతాలు మా అకౌంట్లోనే వేయాలి...

కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 12 - ప్రభాతవార్త:




స్కూల్స్ లో స్కావెంజర్స్ గా పనిచేస్తున్న కార్మికుల జీతాలు కార్మికుల అకౌంట్లోనే వేయాలనీ సీఐటీయూ జిల్లా కోశాధికారి జి పద్మ, జిల్లా కమిటీ సభ్యులు రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... స్కావెంజర్స్ స్కూల్‌లలో గత తొమ్మిది సంవత్సరాలుగా పనిచేస్తున్నారనీ, గత ప్రభుత్వం గ్రామ పంచాయతీల నుండి జీతాలు నేరుగా వారి ఖాతాలోనే వేసే వారని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత వారి జీతాలను ఇప్పుడు అమ్మ ఆదర్శ కమిటీలు స్కూల్ హెచ్ఎంలు జాయింట్ అకౌంట్ లో వేస్తున్నారని కష్టపడి పనిచేస్తున్న కార్మికుల జీతాలు కార్మికుల అకౌంట్లో వేయకుండా అధికారుల ఎకౌంట్లో ఎందుకు వేస్తున్నారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మేము చెప్పిన పని చేయాలి ఇష్టం ఉంటే చేయండి లేకపోతే మానేయ్ మీ స్థానంలో ఇంకెవరినైనా పెడతామని అధికారులు కార్మికులను బెదిరింపులు గురి చేయటం సరైన కాదని అన్నారు. ఈరోజు స్కూల్లలో స్కా వెంజర్ పనులే కాకుండా అదనపూ పనులు రిజిస్టర్లు ఇవ్వడం రికార్డులు అందించడం పేపర్లు అందించడం ఎగ్జామ్ టైం లో డ్యూటీలు వేయడం ఇలా అనేక పనులు చేయిస్తున్నారని. అదనపు పనులకు అదన వేతనం ఏమాత్రం చెల్లించడం లేదని అదనపు పనులకు అదనపు వేతనం ఇవ్వాలి అన్నారు స్కావెంజర్స్ జీతాలను నేరుగా కార్మికుల ఎకౌంట్లోనే వేయాలని అధికారుల వేధింపులు ఆపాలని గుర్తింపు కార్డులు ఇవ్వాలని కనీస వేతనాలు అమలు చేయాలని పెరిగిన ధరలకు అనుగుణంగా జీతాలు పెంచాలని ఈఎస్ఐ పిఎఫ్ ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో స్కూల్ స్క్యావేంజార్స్ నిహారిక, పద్మ, రూత్, కళ్యాణి, శ్రీదేవి , రహమ, ఈశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి ముస్లింలపై ఎందుకు వివక్షత చూపుతున్నారు...

లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 12 - ప్రభాతవార్త:



జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి సంజీవ్ రావు కాంగ్రెస్ మైనారిటీ నాయకులపై వివక్ష ఎందుకు చూపుతున్నారు మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి ఎండీ గౌస్‌పాసా డిమాండ్ చేశారు. రాజీవ్ యువ వికాసం పథకంపై అవగాహనా సదస్సును ఎప్పుడో నిర్వహించాల్సిన మీరు ఆన్లైన్ ప్రక్రియ గడువు ముగుస్తున్న క్రమంలో పెట్టడాన్ని మేం నిలదిస్తామనే కదా మమ్మల్ని మీరు అవగాహనా సదస్సుకు ఆహ్వానించకుండా అవమానించారని ప్రశ్నించారు. మైనారిటీ నాయకుల పట్ల ఉద్దేశ్య పూర్వకంగా చిన్నచూపు చూస్తున్న మీ పక్షపాత వైఖరిని మార్చుకోకపోతే జిల్లా కలెక్టర్ తో పాటుగా, రాష్ట్ర ఉన్నతాధికారులకు మీపై ఫిర్యాదు చేయడం జరుగుతుంది...

# రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తాం

**- ఎమ్మెల్యే జారే**

**- ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి**

**- పలువురికి సీఎం సహా నిధి చెక్కులు పంపిణీ**

చంద్రుగొండ ప్రభాతవార్త :





రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ అన్నారు. శనివారం చంద్రుగొండ మండలంలోని దామరచర్ల గ్రామంలో గానుగపాడు సహకార సంఘం సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ మేరకు సన్నవడ్లకు గిట్టుబాటు ధరతో పాటు బోనసులు కూడా ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే రైతులు వద్ద నుంచి సేకరించిన సన్న వడ్లను కంట్రోల్ షాపుల ద్వారా నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కావున రైతులు కూడా మొద్దు వడ్లను వేయడం తగ్గించి సన్న వడ్లపై మొగ్గు చూపాలన్నారు. అనంతరం అక్కడి నుంచి పోకలగూడెం ప్రాథమిక పాఠశాలలో గేయిల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారి సౌజన్యంతో రూ 10 లక్షలతో ఏర్పాటు చేసిన జిమ్ ను ఆయన ప్రారంభించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన బానోతు రవి కి అత్యవసర వైద్యం కోసం రూ 1,40,000 విలువైన ఎల్ఓసి చెక్కును ఆయనకు అందజేశారు. అలాగే పలు అనారోగ్య సమస్యలతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందిన లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులను అందజేశారు. అనంతరం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం గురించి పార్టీ శ్రేణులకు విధివిధానాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో గానుగపాడు సొసైటీ చైర్మన్ చెవుల చందర్ రావు, గుంపెన సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ, జై బాపు జై భీమ్ జై సవిధాన్ మండల ఇన్చార్జ్ వీరాపురం రామలక్ష్మణ్ రావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి అంకిరెడ్డి కృష్ణారెడ్డి, మాలోత్ బోజ్యానాయక్, మండల అధ్యక్షుడు దారం గోవిందరెడ్డి, నియోజకవర్గ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి ఫజల్ బక్షి, జిల్లా దిశా కమిటీ సభ్యులు బొర్రా సురేష్, నల్లమోతు రమణ, కీసరి కిరణ్ రెడ్డి, సంకా శంకర్, కాశి, విశ్వనాథ్, ఆర్.కే, బి కోటేశ్వరరావు, మండల యువజన అధ్యక్షుడు చిన్నంశెట్టి మహేష్, చారి, తదితరు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం

**- పాల్గొన్న వైరా ఎమ్మెల్యే**



జూలూరుపాడ ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో శనివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మంగీలాల్ నాయక్ అధ్యక్షతన నిర్వహించిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ , కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వాళ్ల దుర్గాప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగాన్ని కేంద్ర మంత్రి అమిత్ షా కించపరచి అవమానించే విధంగా మాట్లాడడం యావత్ భారతదేశం తలదించుకునే అంశం అని అన్నారు. కేంద్రంలో హోం మంత్రి, అమిత్ షా ప్రధాని మోడీ, అంత తామై ప్రతిపక్షాన్ని కానీ మంత్రివర్గాన్ని సంప్రదించకుండా సొంత నిర్ణయాలు తీసుకుంటూ మత విద్వేషాలని రెచ్చగొట్టే విధంగా చేస్తున్నారని, హిందుతత్వమే అజెండాగా మార్చుకొని ముందుకు సాగుతూ నియంతల్లా మారి ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. గాంధీ వారసత్వాన్ని, బిఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగాన్ని కాపాడుకోవడం లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా ప్రచారం చేస్తూ, పట్టణాల నుండి పల్లెటూర్ల వరకు తెలిసే విధంగా కార్యక్రమాలను చేపట్టాలని కాంగ్రెస్ నాయకులకు పిలుపునిచ్చారు. బిజెపి నిరంకుశ పాలనను మతం పేరిట వాళ్ళు చేస్తున్న అరాచకాలను ప్రజలు చేరే విధంగా విస్తృత ప్రచారం చేయాలని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, మంగీ లాల్ నాయక్, వేల్పుల నరసింహారావు, మండలకాంగ్రెస్ నాయకులు నున్న రంగారావు, మధుసూదన్ రావు, రోకటి సురేష్, లాలు నాయక్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్టే

**- శ్రీ గుండాల సాయమ్మతల్లి చుక్కబోనం, ఘనంకుండ**

రుద్రంపూర్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:



చైత్ర శుద్ధ పూర్ణిమ శనివారము సందర్భాన్ని పురస్కరించుకొని శ్రీశ్రీ శ్రీ గుండాల సాయిమ్మ తల్లికిచుక్కబోనం, ఘటంకుండ కార్యక్రమాలు నిర్వహించారు. పూజారి రవికుమార్ ఆధ్వర్యంలో రుద్రంపూర్ లోని శ్రీశ్రీశ్రీ సీతారామచంద్ర దేవాలయం నుండి బోనాలు, శివశక్తుల పూనకాలతో, డప్పు వాయిదాలతో అమ్మవారి నైవేద్యమైన చుక్క బోనాన్ని అమ్మవారిని సమర్పించేందుకు సుమారు నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న అమ్మవారి గుడి వద్దకు కాలినడకన భక్తులు బోనాలతో వెళ్లి అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించారు ఈ సందర్భంగా పూజా రవికుమార్ మాట్లాడుతూ....అమ్మవారి విగ్రహం 9వ ఇంక్లైన్ గ్రామంలో మట్టిలో కూరుకుపోయి. ఉండగా అమ్మవారి వాక్కును అందుకున్న రవికుమార్ అయ్యగారు రుద్రంపూర్ రెండు వజ్రాల కొండల నడుమ దాదాపు 25సంవత్సరాల క్రితం అమ్మవారిని ప్రతిష్ఠించి పూజలు చేస్తు, సేవ చేస్తున్నాను అని అన్నారు. పెనగడప మహాలక్ష్మీమ్మ ,రాఘవపురం అంకమ్మతల్లి, గుండాల సాయమ్మ తల్లి అక్కా చెల్లెళ్ళు, ప్రతి సంవత్సరం ఇలా అమ్మవారికి బోనాలు సమర్పించడం జరుగుతుందన్నారు, శనివారం ఉదయం పూజారి రవికుమార్, భక్తులు పంచలోహ లతో నూతనంగా ఏర్పాటుచేసిన అమ్మవారి విగ్రహాన్ని, పూజారులు ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి అమ్మవారి మొక్కలు చెల్లించుకున్నారు.






## శివాలయాన్ని దర్శించుకున్న కోనేరు చిన్ని దంపతులు

పాల్వంచ టౌన్, ఏప్రిల్ 12 - ప్రభాతవార్త:



శివాలయము విగ్రహ ప్రతిష్ట తర్వాత మొట్టమొదటిసారిగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కోనేరు సత్యనారాయణ దంపతులు పెద్దమ్మ తల్లి దేవాలయం, శివాలయంలో అభిషేక కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు చేశారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రము సుభిక్షంగా ఉండాలని ప్రజలందరికీ మేలు జరగాలని స్వామివారిని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ధర్మపురి ప్రసాద్, షేక్ బడే, బూరుగడ్డ బాబు, మునిగంటి రమణ, మాలో చంద్రు తదితరులు పాల్గొన్నారు.



## వనజీవికి ఘననివాళి

కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 12 - ప్రభాతవార్త:



వనజీవి రామయ్య (87) ఆత్మకు శాంతి చేకూరాలని, రామయ్య జీవితం భవిష్యత్తు తరాలకు స్ఫూర్తి దాయకమని కొత్తగూడెం ప్రకృతి ఆశ్రమం సభ్యులు శనివారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. పచ్చదనం, పర్యావరణ పరిరక్షణలకు వనజీవి చేసిన కృషి అభినందనీయమన్నారు. వనజీవి మరణంతో తెలంగాణ ఒక ప్రకృతి యోధున్ని కోల్పోయిందని తెలిపారు. ప్రపంచ పర్యావరణరక్షణకు రామయ్య మొక్కలు నాటే విధానం అనన్య సామాన్యమన్నారు. హరితహారాన్ని ప్రజల్లోకి తీసు తీసుకెళ్లేందుకు వారు అనుసరించిన విధానం చాలా గొప్పగా ఉందన్నారు.ఉమ్మడి ఖమ్మం జిల్లా ఖ్యాతిని ఖండాంతరాలకు చాటిచెప్పిన కోటి మొక్కల ప్రధాత స్ఫూర్తి మరువలేమన్నారు. రామయ్య కృషికి కేంద్రం పద్మశ్రీ అవార్డుతో ఘనంగా సత్కరించింది. ఆయన మరణం పర్యావరణానికి తీరని లోటు. ప్రపంచ పర్యావరణ వేత్తని కోల్పోయాం. ఆయన ఆశయాలను పనికిపుచ్చుకుందాం. చెట్లని ప్రాణంగా ప్రేమించిన వ్యక్తి, పచ్చదనాన్ని భావి తరాలకు వ్యాప్తి చేసిన వనజీవి మరణించడం ధరిత్రికి తీరని లోటు. కొత్తగూడెంలో 2021, 2022లో నిర్వహించిన ఔషధ మొక్కల ప్రదర్శనకు, ఆరోగ్య మహాసభలకు, వచ్చి వారు ఇచ్చిన విలువైన సందేశాన్ని ఈ సందర్భంగాకు గుర్తు చేసుకున్నారు. ఖమ్మంలోనే ఆయన స్వగ్రామం రెడ్డిపల్లి చేరుకొని, ఆయన పార్థివ దేహానికి ఘన నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయనకు నివాళులు అర్పించిన వారిలో పర్యావరణ వేత్త మొక్కల వెంకటయ్య, రాయి లక్ష్మి, ఆశ్రమం కోఆర్డినేటర్ సుగుణారావు, శ్రీరంగం సంపత్ కుమార్, మొక్కల సాంబయ్య, బంగారి శంకర్, హరితమిత్ర దైద వెంకన్న, ప్రకాష్, జైరాజ్ లు ఉన్నారు.

# ఫలించిన దశాబ్దాల కల

## - ఎర్రుపాలెం-రాజుపాలెం వరకు డబుల్‌రోడ్డు మంజూరు



ఎర్రుపాలెం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:

తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన జమలాపురం శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయానికి వచ్చే భక్తులు, ప్రజల కోరిక మేరకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కృషితో ఎర్రుపాలెం నుంచి రాజుపాలెం వరకు డబుల్‌రోడ్డు నిర్మాణానికి రూ.25కోట్లను ప్రభుత్వం మంజూరు చేసిందని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఎర్రుపాలెంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ డబుల్ రోడ్డు నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.25కోట్లు మంజూరు చేసిందని తెలిపారు. చిన్న తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన జమలాపురం శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయానికి వెళ్లేందుకు ఇప్పటివరకు సింగిల్ రోడ్డు మాత్రమే ఉందని ఈ రహదారి కూడా అధ్వానంగా తయారైందన్నారు. భక్తుల కోరిక మేరకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేక చొరవ తీసుకొని డబుల్ రోడ్డు నిర్మాణానికి రూ.25కోట్లు మంజూరు చేయించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాప్రభుత్వం, లక్షలాది భక్తులు, రైతులు, ప్రజలు డబుల్‌రోడ్డు చిరకాల కోరిక చేరిందన్నారు.

# ఘనంగా శ్రీవారికి సర్వాంగాభిషేకాలు



ఎర్రుపాలెం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:


తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన జమలాపురం శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో శనివారం తెల్లవారుజామున స్వామివారికి సర్వాంగాభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు స్వామివారికి పండ్లరసాలు, పంచామృతాలతో అభిషేకాలు చేశారు. ఉదయం ఏడుగంటల నుంచి భక్తులకు స్వామివారు దర్శనమిచ్చారు. జమలాపురం గ్రామంతోపాటు పలు ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులతో ఆలయం కిటకిటలాడింది. పలువురు భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. పద్మావతి, అలివేలుమంగ సమేత శ్రీ వేంకటేశ్వరస్వామివారిని పల్లకిలో మేళతాళాలు, డప్పువాయిద్యాల నడుమ గిరిప్రదక్షణ గావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కొత్తూరు జగన్మోహన్‌రావు, ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్రమూర్తి, ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్‌శర్మ, జూనియర్ అసిస్టెంట్ ఈ.కృష్ణప్రసాద్, ముఖ్య అర్చకులు మురళీమోహన్‌శర్మ, వేదపండితులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



# నేడు మధిరలో డిప్యూటీ సీఎం పర్యటన

## - రూ.120 కోట్లతో అండర్ డ్రైనేజ్ పనులకు భూమి పూజ చేయనున్న భట్టి

మధిర ఏప్రిల్ 12 ప్రభాతవార్త :



మధిర శాసనసభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదివారం మధిరలో పర్యటించనున్నారు. మధిర పట్టణంలో నూతనంగా రూ.120 కోట్ల అంచనాతో చేపట్టనున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు ఆయన భూమి పూజ చేయనున్నారు. అనంతరం మండల పరిధిలోని వంగవీడు గ్రామానికి చేరుకొని అక్కడ నూతనంగా చేపట్టనున్న వంగవీడు బుచ్చిరెడ్డిపాలెం రహదారి నిర్మాణానికి, ఆ తర్వాత కృష్ణాపురం గ్రామం నుండి భగవాన్లపురం గ్రామం వరకు చేపట్టనున్న నూతన రహదారి నిర్మాణానికి భూమి పూజ చేయనున్నారు. అనంతరం ఆత్కూరు గ్రామంలో పిల్లిగుట్టల వద్ద వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి సుమారు రూ.1.25 కోట్ల అంచనాతో చేపట్టనున్న బిటి రహదారి నిర్మాణానికి ఆయన భూమి పూజ నిర్వహించనున్నారు. ఆదివారం ఉదయం 11 గంటలకు మధిర క్యాంపు కార్యాలయానికి చేరుకోనున్న ఆయన తొలుత స్థానిక నాయకులు అధికారులతో సమావేశం అవుతారు. అనంతరం అభివృద్ధి కార్యక్రమాల భూమి పూజలో పాల్గొంటారు. కార్యక్రమాల అనంతరం తిరిగి క్యాంపు కార్యాలయానికి చేరుకుంటారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం పర్యటనను విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల పట్టణ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ మిర్యాల రమణ గుప్తా పార్టీ శ్రేణులను ప్రజలకు కోరారు.

# అకాల వర్షానికి దెబ్బతిన్న మొక్కజొన్న పంటల పరిశీలన



ఎర్రుపాలెం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:

గావ్ చలో- బస్తీ చలో కార్యక్రమంలో మండల పరిధిలోని కాచవరం, నారాయణపురం, రేమిడిచర్ల, వెంకటాపురం, నర్సింహాపురం, సత్యనారాయణ గ్రామాల్లో ఇటీవల అకాలంగా కురిసిన దెబ్బతిన్న మొక్కజొన్న పంటలను బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ ఏలూరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నాయకుల బృందం శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అకాల వర్షానికి మొక్కజొన్న పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అయ్యవారిగూడెం సహకార సంఘంలో కేవలం వడ్డీ మాత్రమే మాఫీ జరిగిందని, రైతులకు వెంటనే రుణమాఫీ చేయాలని కోరారు. బూత్ కమిటీల ద్వారా గ్రామాల్లో సమస్యలను గుర్తించి పరిష్కరించేలా పోరాడుతామన్నారు. పార్టీ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై నాయకులకు వివరించారు. ఈ సమావేశంలో బీజేపీ మండల అధ్యక్షులు నూతక్కి నర్సింహారావు, నాయకులు కత్తి రవి, లక్కిరెడ్డి కృష్ణారెడ్డి, గడ్డం శ్రీహరి, దివ్వెల రంగారావు, దివ్వెల రమ పాల్గొన్నారు.




# రాజ్యాంగంపై వక్స్ బిల్లుతో బిజెపి దాడి: సిపిఐ

బోనకల్, ప్రభాతవార్త :



రాజ్యాంగంపై వక్స్ బిల్లుతో బిజెపి దాడి చేసిందని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు విమర్శించారు. సిపిఐ జాతీయ సమితి పిలుపులో భాగంగా వైరామధిర ప్రధాన రహదారి కూడలిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్లకార్డులతో నిరసన కార్యక్రమం శనివారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ వక్స్ సవరణ బిల్లుకు పార్లమెంటు ఉభయ సభల ఆమోదం ద్వారా బిజెపి తన మతోన్మాద మత పరమైన విభజన ఎజెండాను తీసుకువచ్చిందని అన్నారు. ఈ సమస్య కేవలం వక్స్ బోర్డు పనితీరు గురించే అయితే, ముస్లిం సమాజంలో సంప్రదించి సంస్కరణ ప్రవేశపెట్టవచ్చని అన్నారు. ఇది కేవలం ముస్లిం సమాజంపై జరుగుతున్న దాడి మాత్రమే కాదని, రానున్న రోజుల్లో యావత్తూ హిందూయేతర మతాలపై జరుగుతున్న దాడిగా భావించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు మాతంగి శ్రీనివాసరావు, చావా రామకృష్ణ, యంగల పెద్ద రమేష్, మసీదు కమిటీ అధ్యక్షులు షేక్ నిజాం, మతపెద్దలు షేక్ అబ్బాస్మియా, షేక్ గౌడంజాను, సుభాని, పెంటుసాహెబ్, తోటపల్లి సాల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# జై బాపు జై భీమ్ జై సం విధాన్ కార్యక్రమం విజయవంత




బోనకల్, ప్రభాతవార్త :

మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు మాట్లాడుతూ భారత దేశ ప్రజలు రాజ్యాంగ పరిరక్షణ కొరకు ఈ కార్యక్రమాన్ని చేసినట్లు వార్త స్వాతంత్ర సంగ్రామాన్ని శాంతియుతంగా నడిపిన బాపూజీని స్మరిస్తూ భారత రాజ్యాంగ నిర్మాణాన్ని చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని స్మరిస్తూ వారి యొక్క అడుగుజాడల్లో నడవాలని రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని ఈ సందర్భంగా మాట్లాడారు కార్యక్రమంలో పిసిసి మెంబర్ పైడిపల్లి కిషోర్ కుమార్ ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాట రామకోటేశ్వరావు మాజీ జెడ్పిటిసి సభ్యులు మోదుగు సుధీర్ బాబు మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు మండలి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నిమ్మ తోట జనప్రియ కుమార్, జిల్లా సెక్రెటరీ భద్ర నాయక్ మహిళ సెక్రెటరీ చిర్ర ఆదిలక్ష్మి సీనియర్ కాంగ్రెస్ నాయకులు చేబ్రోలు మరియు డైరెక్టర్లు గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# వార్త ఎఫెక్ట్

-డిప్యూటీ సీఎం కృషితో...

-అండర్ పాస్ నిర్మాణంకు రైల్వే శాఖ సమ్మతి

-తాత్కాలికంగా రాకపోకలకు దారి

-అఖిలపక్షం వ్యాపార వర్గాల నిరసన పై కదిలిన యంత్రాంగం

**మధిర, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :**

మధిర పట్టణాన్ని రెండుగా విభజించే రీతిలో కొనసాగుతున్న రైల్వే శాఖ గోడనిర్మానంపై ఎట్టకేలకు తాత్కాలికంగా తెరపడింది. రెండు రోజుల ప్రభాతవార్త ప్రచురించిన కథనం పాలకులారా స్పందించండి పై స్థానికంగా ఉన్న సిపిఐ సిపిఎం టిడిపి టిఆర్ఎస్ పార్టీలు చిరు వర్తక వ్యాపార వర్గాలు ఉద్యమ కార్యచరణకు సిద్ధమయ్యాయి. ఈ క్రమంలో శుక్ర శనివారాలు రైల్వే అధికారులు నిర్మాణం చేపడుతున్న గోడను నిలుపుదల చేసే విధంగా రైల్వే అధికారులను నిలువరించగలిగారు. ఈ క్రమంలో స్థానిక శాసనసభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క దృష్టికి సమస్యను ఆ పార్టీ మండల పట్టణ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ మిర్యాల రమణ గుప్తా తీసుక వెళ్లడంతో తక్షణమే స్పందించిన ఆయన రైల్వే ఉన్నతాధికారులతో చర్చించి తక్షణమే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. దీంతో పాటు అండర్ పాస్ నిర్మాణం చేపట్టాలని అ పుటివరకు తాత్కాలి కంగా ఎప్పటిలాగే రహ దారిని కొనసాగించాలని భ ట్టి విక్రమార్క చేసిన విన్నవంపై రైల్వే య ంత్రాంగం సానుకూలంగా స్పందించింది. ఈ మేరకు క్షణల్లో స్థానికంగా ఉన్న రైల్వే ఇంజనీరింగ్ విభాగానికి రైల్వే ఉన్నతాధికారుల నుండి ఆదేశాలు రావడం గమనార్హం. దీంతో స్థానికంగా ఉన్న రైల్వే ఇంజనీరింగ్ విభాగం ఏఈఈ సుబ్రహ్మణ్యేశ్వర రావు నిరసన శిబ్బిర వద్దకు వచ్చి అఖిలపక్ష నాయకులకు విషయాన్ని వెల్లడించారు. అండర్ పాస్ నిర్మాణాన్ని చేపట్టడం జరుగుతుందని, అప్పటివరకు నిర్మాణం చేపడుతున్న గోడ వద్ద ప్రజలు రాకపోకలు సాగించేందుకు వీలుగా మూడు అడుగుల దారిని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రైల్వే ట్రాక్ పై ప్రయాణం సాగించే క్రమంలో ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని ఏ ఈ ఈ సందర్భంగా ప్రజలను కోరారు. డిప్యూటీ సీఎం సమస్యపై స్పందించి శాశ్వత పరిష్కార దిశగా చర్యలు చేపట్టడం పట్ల అఖిలపక్ష నాయకులు బెజవాడ రవిబాబు, చెరుకూరు వెంకటేశ్వరరావు, రహీం కోటేశ్వరరావు మదుపల్లి గోపాలరావు, శీలం నరసింహారావు పడకంటి మురళి, పాపినేని రామనర్సయ్య, మల్లాది హనుమంతరావు, గోపి, అరిగ శ్రీనివాసరావు, వై వి అప్పారావు, నాతోపాటు స్థానిక వర్తక వ్యాపారులు కృతజ్ఞతలు తెలిపారు. ఇదిలా ఉండగా శనివారం ఉదయం నిరసన దీక్ష శిబిరం వద్దకు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు వచ్చి సంఘీభావం ప్రకటించడంతోపాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తో పాటు, ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర లను కలిసి నియోజకవర్గంలో రైల్వే సమస్యలపై విన్నవించి పరిష్కరించే దిశగా అఖిలపక్షం చేపట్టనున్న కార్యక్రమాలకు మద్దతు ప్రకటించారు. ఎట్టకేలకు సమస్యను తన దృష్టికి తీసుకు వచ్చిన తక్షణమే పరిష్కరించే దిశగా కృషి చేసిన డిప్యూటీ సీఎంకు అన్ని వర్గాల ప్రజలు హర్షాతిరేఖలతో అభినందనలు తెలిపారు.



## బేతుపల్లి అంకమ్మ తల్లిని దర్శించుకున్న మంత్రి తుమ్మల

**సత్తుపల్లి, ఏప్రిల్ 12, ప్రభాత వార్త :**



సత్తుపల్లి మండల పరిధిలోని బేతపల్లి గ్రామంలో అంకమ్మ తల్లి తిరుణాల ఉత్సవాల్లో భాగంగా రాష్ట్ర వ్యవసాయ చేనేతమార్కెటింగ్ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు శనివారం అంకమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి పూర్ణకుంభంముతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మంత్రి తుమ్మలని సన్మానించారు. మంత్రి తుమ్మల వెంట సీనియర్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు బేతపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు ఆలయ కమిటీ సభ్యులు చల్లగుండ్ల లోకేశ్వరరావు అజయ్ బాబు కొప్పుల శ్రీను సాంబశివరావు పాకాల పాటి శ్రీనివాసరావు కొప్పులు ప్రవీణ తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్ రజతోత్సవ సభకు భారీగా తరలిరండి

సత్తుపల్లి కార్యకర్తలు సమావేశంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర

**సత్తుపల్లి, ఏప్రిల్ 12, ప్రభాత వార్త :**



వరంగల్ జిల్లా ఎల్కతుర్తి గ్రామంలో ఈ నెల 27న తలపెట్టిన బిఆర్ఎస్ పార్టీ రజ తోత్స వ సభకు భారీగా తరలిరావాలని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పిలుపునిచ్చారు. సత్తుపల్లి లక్ష్మీప్రసన్న ఫంక్షన్ హాలు, ఏంసూరు మండలం మర్లపాడులో శనివారం వేరువేరుగా ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తలు సమావేశం పాల్గొని సండ్ర కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సమావేశానికి ముందుగా పకృతి వనదాత కోటి మొక్కలు నాటిన పద్మశ్రీ అవార్డు గ్రహీత ధర్పల్లి రామయ్య ఆకస్మిత మృతికి పార్టీ ఆధ్వర్యంలో కొద్దిసేపు అందరూ మౌనం పాటించారు. ఆయన కుటుంబా నికి సాను భూతిని తెలిపారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర మాట్లాడుతూ ఎన్నికల ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అరచేతిలో వైకుంఠం చూపించి



గద్దెనెక్కిన తర్వాత గత కెసిఆర్ ప్రభుత్వంలో ఇచ్చిన రైతు భరోసా రుణమాఫీ కళ్యాణ్ లక్ష్మి రైతు బీమా తదితర పథకాలన్నీ మరుగున పడేసాడని ఇవన్నీ ప్రజల గమనిస్తున్నారని కాంగ్రెస్ పాలన తీరుపై ఆయన తీవ్రంగా దుయ్యబట్టారు. గ్రామపంచాయతీ పాలను పూర్తిగా పడకేసిందని తమ పాలనలో పల్లెలు పచ్చగా ఉండేవని నేడు అవి ఎండిపోయాయని సండ్ర ఆరోపించారు. అనంతరం రజతోత్స వ వాల్ పోస్టర్లను సండ్ర కార్యకర్తలతో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు మాజీ ఎంపీపీ దొడ్డ హైమావతి శంకర్రావు ఎస్ హరి కృష్ణారెడ్డి వనమా వాసు ఆ పార్టీ మండల పట్టణ అధ్యక్షులు యాగంటి శ్రీనివాసరావు ఎస్కే రఫీ మల్లూరు అంకమరాజు పుల్లారావు పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# వైభవోపేతంగా పర్ణశాల దేవాలయంలో చక్రస్నానం

-పరిసమాప్తి అయిన బ్రహ్మోత్సవాలు

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంకు అనుబంధ దేవాలయమైన దుమ్ముగూడెం మండలంలోని పర్ణశాల దేవాలయంలో మార్చి 30వ తేదీన ప్రారంభమైన శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు అయ్యాయి. కాగా ఆఖరి రోజు శుక్రవారం పవిత్ర గోదావరి నదిలో చక్రస్నానం క్రతువును అర్చకస్వాములు వైభవంగా నిర్వహించారు.





ముందుగా ప్రధాన ఆలయంలో ఉత్సవమూర్తులకు విశేష అభిషేకం, తిరుమంజనం కార్యక్రమాలను నిర్వహించి మంగళ వాయిద్యాలు నడుమ సుదర్శన పెరుమాళ్లను తిరువీధిగా పవిత్ర గోదావరి నదికి తీసుకొని వెళ్ళి వేదమంత్రాల నడుమ అర్చక స్వాములు సాంప్రదాయ బద్దంగా చక్రస్నానం నిర్వహించారు. అదేవిధంగా సాయంత్రం ధ్వజావరోహణం, పూర్ణాహుతి కార్యక్రమలు దిగ్విజయంగా నిర్వహించారు. ద్వాదశారాధనలు, ద్వాదశ ప్రదక్షిణలు, కుంభ ప్రోక్షణ లతో బ్రహ్మోత్స వములు పరిసమాప్తి అయ్యాయి. ప్రత్యేకముగా స్వామివారికి ఒక్కొక్క ఆరాధన కు ఒక్కొక్క ప్రసాదం చొప్పున స్వామివారికి నివేదించారు. ఇట్టి మహత్కార్యములలో ఈ కార్యక్రమంలో ఆలయ ఇంఛార్జి అనిల్ కుమార్, భద్రాచల స్థానాచార్యులు స్థలశాయి,ఆలయ ముఖ్య అర్చకులు కారంపూడి కిరణ్ కుమారాచార్యులు, భార్గవాచార్యులు, మల్లారి రవికుమార్ శర్మ, భారద్వాజాచార్యులు, వెంకటాచార్యులు, రాజగోపాలాచార్యులు పాల్గొన్నారు.



# రైస్ పుల్లింగ్ ముఠా అరెస్టుఅప్రమత్తంగా ఉండాలి

-ఎస్ఐ ఈ రాజేష్

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :**

రైస్ పుల్లింగ్ ముఠా పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బూర్గంపాడు ఎస్ఐ ఈ రాజేష్ అన్నారు. శనివారం మధ్యాహ్నం 12గంటల సమయంలో బూర్గంపాడు ఎస్ఐ ఈ రాజేష్ తన సిబ్బందితో కలిసి సారపాక సెంటర్ వద్ద షెట్రోలింగ్ నిర్వహించారు. ఈక్రమంలో ముగ్గురు వ్యక్తులు అనుమానాస్పదంగా కనబడగా వారిని పట్టుకొని విచారించారు. పోలీసుల విచారణలో ముద్దాయిలు దొనకొండ సురేష్ మారుతీనగర్ పాల్వంచ, ఎస్సీ రోసీల భద్రాచలం, ఊర్ల శ్రీనివాసరావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మా వద్ద రైస్ పుల్లింగ్ మిషన్ ఉన్నదని వేరే వ్యక్తులను నమ్మించి వారి వద్ద నుండి డబ్బులు తీసుకొని మోసం చేస్తూ ఉంటామని, అదే విధంగా చర్ల మండలంకు చెందిన కొమరం రాజబాబు బతినపల్లి గ్రామం



అనే వ్యక్తిని రైస్ పుల్లింగ్ మిషన్ ఉన్నదని నమ్మించామని, అతని వద్ద నుండి లక్ష రూపాయలు తీసుకోవడం జరిగిందని, అతను రైస్ పులింగ్ మిషన్ ఇవ్వమని అడుగుతుండా మరల లక్ష రూపాయలు తీసుకొని బూర్గంపాడు మండలం లోని మణుగూరు క్రాస్ రోడ్ వద్దకు 25 జనవరి 2025 సాయంత్రం నాలుగున్నర గంటల సమయంలో రమ్మనగా అతను వచ్చిన తర్వాత అతనని కొట్టి అతని చేతులో ఉన్న లక్ష రూపాయలు బలవంతంగా గుంజుకొని బ్రీజా కారులో మేము, జంగారెడ్డిగూడెంకు చెందిన నారాయణతో కలిసి వెళ్లిపోయామని, భద్రాచలంలో ఇంకా ఎవరైనా అమాక వ్యక్తులకు రైస్ పుల్లింగ్ మిషన్ గురించి చెప్పి వారిని నమ్మించి, డబ్బులు తీసుకుందామనే ఉద్దేశంతో భద్రాచలం వెళ్తుండగా సారపాక సెంటర్ వద్దకు పట్టుకోవడం జరిగిందన్నారు. ఈసందర్భంగా ఎస్స ఈ రాజేష్ మాట్లాడుతూ ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. పరారీలో నారాయణ జంగారెడ్డిగూడెంకి చెందిన వ్యక్తి ఉన్నాడని అన్నారు. పట్టుబడిన వీరి వద్ద నుండి రూ 1,90,000 నగదును, మూడు ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ విధంగా రైస్ పుల్లింగ్ మిషన్, గుప్త నిధులు ఉన్నాయని, దొంగ నోట్లు మార్చిడి చేస్తామని అనే వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, మోసపోవద్దని తెలిపారు. అలాంటి వ్యక్తుల గురించి సమాచారం తెలిసినచో వెంటనే పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు.

## ఖమ్మంలో జరిగే బెంచ్ ప్రెస్ పోటీలకు సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారులు ఎంపిక

**భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :**



ఈ నెల 13వ తేదీన ఖమ్మంలో నిర్వహించే బెంచ్ ప్రెస్ పోటీలకు భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ నుంచి 12 మంది క్రీడాకారులు, 1 క్రీడాకారిణి ఎంపికైనట్లు భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ జివి రామిరెడ్డి తెలిపారు. ఎంపికైన వారిలో మహంతి వెంకటకృష్ణాజి, గాలి రామ్మోహన్ రావు, డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, ఎస్.కె అబ్దుల్ ఫరూక్ , గుగులోతు శోభన్ నాయక్, డి.వి.శంకర్రావు, కోమండ్ల వేణు , సరియం భరత్ కుమార్, వి కాశి కుమార్, కృష్ణమూర్తి, గద్దం సుధాకర్ రావు, మామిడి భూమిక ఎంపికైనట్లు తెలిపారు. ఈ ఎంపికైన క్రీడాకారులు గతంలో కూడా జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలలో కూడా సత్తా చాటినట్లు జిమ్ కోచ్ జివి రామిరెడ్డి తెలిపారు.

# ‘వనజీవి’ అస్తమయం

(మొదటి పేజీ తరువాయి..)

స్థిరపడ్డారు. రామయ్య ముత్తగూడెం ప్రభుత్వ పాఠశాలలో 5వ తరగతి వరకు చదువుకున్నారు. రామయ్యకు 15 ఏళ్లకే కొణిజర్ల మండలం తుమ్మలపల్లి గ్రామానికి చెందిన జానమ్మతో వివాహం జరిపించారు పెద్దలు. వీరికి నలుగురు సంతానం. ముగ్గురు కుమారులు ఒక్క కుమార్తె. కొద్దికాలం క్రితం రెండో కుమారుడు అనారోగ్యంతో మృతి చెందాడు. ఒకవైపు కుటుంబ భారాన్ని మోస్తూనే 45 ఏళ్లుగా మొక్కల పెంపకాన్నే తన జీవిత ఆశయంగా పెట్టుకుని తన జీవితాన్ని ప్రకృతికి అంకితం చేశాడు రామయ్య.



**ఖాళీ స్థలం కనిపిస్తే మొక్క నాటాల్సిందే...**

అడవులు, రోడ్ల పక్కన ఖాళీ స్థలాలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేట్ స్థలాలు, దేవాలయాలు. ఇలా ఒకటేమిటి ఎక్కడ ఖాళీ స్థలం కనిపించినా అక్కడ మొక్కలు నాటడం రామయ్యకు పరిపాటిగా మారింది. వృత్తిరీత్యా కుండలు చేస్తూ.. పాలు అమ్ముతూ మొక్కల పెంపకాన్ని ప్రవృత్తిగా ఎంచుకుని అవిశ్రాంతంగా కృషి చేశాడు. రామయ్య ఏదైనా శుభకర్యానికి వెళ్లినా మొక్కలనే బహుమతిగా ఇచ్చి పెంచాలని సూచించేవాడు. ఎక్కడ ప్రభుత్వ కార్యక్రమాలు జరిగినా “వృక్షోరక్షతి రక్షి తః” అని రాసివున్న ప్లకార్డులను మెడకు తగిలించుకుని వెళ్లి ప్రచారం చేసేవాడు వనజీవి రామయ్య.

**చివరి దశలో సైతం అలుపెరుగక..**

చివరిదశలో సైతం అలుపెరుగకుండా మొక్కల కోసమే బతికాడు. నిత్యం అడవుల వెంట తిరుగుతూ వివిధ రకాల విత్తనాలను సేకరించే వాడు. తొలకరి చినుకులు పడగానే అడవులకు వెళ్లి చల్లేవాడు. మొక్కలు పెంచి, పదిమందికి పంచడం తప్ప తనకు మరో వ్యాపకం లేదు. రోడ్లకు ఇరువైపులా, చెరువు కట్టల వెంట, జాతరలు జరిగే ప్రదేశాలు, ఖాళీ స్థలాల్లో గింజలు చల్లెవాడు. ఆయన యుక్త వయసులో నాటిన మొక్కలు నేడు మహావృక్షాలుగా పలు చోట్ల దర్శనమిస్తున్నాయి.

**పనికిరాని వస్తువులే ప్రచార సాధనాలు..**

పరిసరాలలో దొరికే అనేక పనికిరాని వస్తువులను తన ప్రచార సాధనాలుగా ఉపయోగించుకునేవాడు. మెకానిక్ షెడ్లకు వెళ్లి వారికి ఉపయోగపడని వస్తువులు తెచ్చుకుని వాటికి రంగులు వేసి ‘వృక్షో రక్షతి.. రక్షి తః” అని రాసి మెడకు తగిలించుకుని ప్రచారం చేసేవాడు. తలకి నిత్యం రింగులు ధరించుకుని ఎక్కడికి వెళ్లినా మొక్కల పెంపకంపై అవగాహన కలిగించేవాడు. చిన్న చిన్న మట్టి కుండలు, ప్లాస్టిక్ డబ్బాలు, రింగులు ఇలా ఒక్కటేమిటి ఎటువంటి వస్తువునైనా మొక్కల పెంపకాన్ని ప్రొత్సహించే ప్రచార సాధనంగా మార్చుకునే వాడు. చివరకు కలియుగ వైకుంఠం తిరుమల కొండపై కూడా రామయ్య ప్రచార సాధనాలు చెట్లకు తగిలించాడు.

**మనుమరాళ్లకు సైతం మొక్కల పేర్లే..**

పద్మశ్రీ రామయ్యకు మొక్కలపై ఉన్న మక్కువతో మనుమళ్లు, మనుమరాళ్లకు కూడా చెట్ల పేర్లే పెట్టుకున్నాడు. నలుగురు మనుమరాళ్లు ఉండగా వారికి చందనపుష్ప, హరిత లావణ్య, కబంధపుష్ప, వనశ్రీ అనే పేర్లు పెట్టుకున్నాడు.

**రామయ్య జీవితం పాఠ్యాంశాల్లో సైతం...**

వనజీవి దరిపల్లి రామయ్య చేసిన సామాజిక సేవను గుర్తించిన మహారాష్ట్ర ప్రభుత్వం రామయ్య జీవితాన్ని పాఠ్యాంశంగా ప్రవేశపెట్టింది. అక్కడి తెలుగు విద్యార్థుల కోసం రామయ్య జీవితాన్ని పాఠ్యాంశంగా రూపొందించినట్లు అక్కడి ప్రభుత్వం ప్రకటించింది. 9వ తరగతి తెలుగు పుస్తకంలో రామయ్య జీవితం పాఠ్యాంశంగా బోధిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 6వ తరగతి సాంఘిక శాస్త్రంలో రామయ్య జీవితం వనజీవిగా ఆయన కృషిని పాఠ్యాంశంగా ప్రవేశ పెట్టారు.

**ప్రధాని మోదీ,సీఎం లు రేవంత్ రెడ్డి, చంద్రబాబు,మాజీ సీఎం లు వైఎస్.జగన్,కేసీఆర్ ల సంతాపం...**

పర్యావరణ పేమికులువనజీవి రామయ్య మృతి తీవ్ర పట్ల ప్రధానమంత్రి కార్యాలయం నుంచి ప్రధాని నరేంద్ర మోదీ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. వృక్ష,రక్షతి...రక్షతః అన్ననినాదం వనజీవి సొంతం చేసుకున్నారని మోదీ పేర్కొన్నారు.తన దేహాన్ని కూడా పర్యావరణ పరిరక్షణ కు వినియోగించిన సామాజిక కార్యకర్తని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,మాజీ ముఖ్యమంత్రులు కేసీఆర్,వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి లు తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు.డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ,పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,బిఆర్ఎస్ పార్టీ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ వద్దిరాజ్ రవిచంద్ర నివాళులర్పించారు.రామయ్య భౌతికాయన్ని సందర్శించి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ రామసహాయం రఘురామ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# విద్యారంగంలో సెడార్ వ్యాలీ విశేష కృషి





## మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

## ఉత్సాహంగా సెడార్ వ్యాలీ ఇంటర్నేషనల్ స్కూల్ వార్షికోత్సవం

ఖమ్మం విద్యా విభాగం ఏప్రిల్ 12, ప్రభాత వార్త:

విద్యారంగంలో విశేష కృషి చేస్తున్న ఖిసెడార్ వ్యాలీఖి కి అభినందనలు అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.ఇంటర్నేషనల్ సెడార్ వ్యాలీఖి స్కూల్ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఉత్సాహంగా జరిగాయి. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ..నేటి సమాజంలో పోటీతత్వం బాగా పెరిగిందని, మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యావిధానంలో ఎన్నోమార్పులు చోటుచేసుకుంటున్నాయని, విద్యార్థినీ, విద్యార్థులు అంతర్జాల వినియోగంపై అవగాహనను కలిగి ఉండాలని, తల్లిదండ్రులు వారితో కొంత సమయం కేటాయించాలన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆయన ఆకాంక్షి ంచారు.అత్యాధునిక విద్యావసతులతో జిల్లాకే ఖిసెడార్ వ్యాలీఖి తల మాణికమని ఖమ్మం ఎంపీ ఎం.పి రామా సహాయం రాఘురామ్ రెడ్డి పేర్కొన్నారు.నానాటికి విస్తరిస్తున్న ఖమ్మం నగరానికి ఈ స్కూలు మణిహారంగా తలపిస్తుందని పేర్కొన్నారు. కరస్పాండెంట్ పి.రవిమారుత్ మాట్లాడుతూ బా ల్యం ఎంతో విలువైనదని, ఎటువంటి భేషజాలు లేనటువంటి బాల్యానికి, రేపటి తరానికి కావలసిన అమూల్యమైన విజ్ఞానాన్ని, ఒత్తిడిలేని విద్యను అందిస్తూ, బాల్యానికి భరోసాను అందించమే తమ విద్యాసంస్థల అభిమతమని అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఈ ఓ సోమ శేఖర శర్మ, ఇస్రో సీనియర్ సైంటిస్ట్ సుందర మూర్తి , డైరెక్టర్స్ ఆర్. పార్వతీ రెడ్డి , చల్లపల్లి ఉదయ శ్రీ, ప్రిన్సిపల్ డాక్టర్ లారా ఆథర్ విద్యార్థులు, తల్లిదండ్రులు, సెడార్ వ్యాలీ విద్యాసంస్థల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్



## రాజీవ్ యువ వికాసం పథకం కింద 6166 దరఖాస్తుల స్వీకరణ

ఖమ్మం కార్పొరేషన్ ఏప్రిల్ 12 ప్రభాత వార్త

మున్సిపల్ కార్యాలయంలోని రాజీవ్ వికాస పథకం దరఖాస్తు సేకరణ ప్రక్రియ అప్లికేషన్ గడువు ఈనెల 14తో ముగియనుంది. దరఖాస్తుల స్వీకరణ కోసం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేశారు. ఎప్పటికప్పుడు ప్రత్యేక కౌంటర్లను పరిశీలిస్తున్నారు. పలువురు దరఖాస్తు దారులతో మాట్లాడుతూ వారు ఏ యూనిట్లనే ఎంచుకున్నారు అనేది అడుగుతూ అప్లికేషన్స్ క్షుణ్ణంగా చదివి యూనిట్ సంబంధిత పనిలో ఎంత మేరకు అనుభవం ఉంది ఎలాంటి కార్యాచరణ చేసుకున్నారు కుటుంబ సభ్యులతో తోడ్పాటు ఉందా అనే విషయాలను వారి నుంచి వాకప్ చేశారు రాజీవ్ యువ వికాసం పథకం కింద దరఖాస్తు చేసుకునేందుకు వచ్చిన వారి దగ్గర నుంచి ఆధార్ కార్డు రేషన్ కార్డ్ ,ఆధార్ , ఆదాయ ధ్రువీకరణ పత్రం ,కుల దృవీకరణ పత్రలతో కలిపి దరఖాస్తు చేసుకుంటున్నారా లేదా అనేది పరిశీలించారు అంతే ఇప్పటివరకు ఎన్ని అప్లికేషన్స్ వచ్చాయి ప్రజల నుంచి వచ్చిన ప్రతి దరఖాస్తు వివరాలను రిజిస్టర్లో నమోదు చేస్తున్నారా లేదా అనేది పరిశీలించి ప్రతి ఒక్కరి వివరాలను రిజిస్టర్ లో నమోదు చేయాలని సూచించారు.

**12వరకు 6166 దరఖాస్తుల స్వీకరణ : కమిషనర్**

ఈనెల మూడు నుంచి 12వ తారీకు వరకు రాజీవ్ వికాస పథకం కోసం ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లో 6166 దరఖాస్తులు వచ్చినట్టు మున్సిపల్ కమిషనర్ అభిషేక్ ఆ గస్త్య పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టి,బీసీ, మైనార్టీ లకు చెందిన వారి నుంచి 3న 238 దరఖాస్తులు రాగ, 4వ తారీకున 443,7న 616,8న 783,9న 909,10న 962,11న 1204,12న 1011 దరఖాస్తులు వచ్చినట్లు కమిషనర్ ప్రభాతవార్తకు తెలిపారు.

## పద్మశ్రీ వనజీవి రామయ్యకు జన విజ్ఞాన వేదిక నివాళి

ఖమ్మం కల్చరల్ ఏప్రిల్ 12 ప్రభాతవార్త;

పద్మశ్రీ వనజీవి రామయ్యకు జనవిజ్ఞాన వేదిక జిల్లా కమిటీ నివాళులర్పించింది. దరిపల్లి రామయ్య పెద్దగా చదువుకోకపోయినప్పటికీ గత 65 సంవత్సరాలుగా మొక్కలను నాటుతూ వృక్షాలుగా అభివృద్ధి చేస్తూ ప్రకృతి ని అందంగా మలుస్తూ మురిసిపోయేవారని పేర్కొంది. విత్తనాలు సేకరించడం, రోడ్ల వెంట పాఠశాలలు, కార్యాలయాలు మొదలగు పబ్లిక్ ప్రదేశాలలో నాటి పెంచి పోషించడం ఒక అలవాటుగా మార్చుకున్నారని, వారి దైనందిన జీవితంలో ఇది ఒక భాగంగా చేసుకుని వనజీవి రామయ్య గా మారారని పేర్కొంది. ఇలా కోటికి పైగా మొక్కలను నాటి సంరకించటంతో 2017 లో భారత ప్రభుత్వం చే అవార్డు పొంది ‘పద్మశ్రీ‘ వనజీవి రామయ్యగా మారారని తెలిపింది. .తన సైకిల్ ను ఆ తర్వాత మోటార్ వాహనం, ఏదైతేనేం వృక్షో రక్షితః రక్షతి అనే నినాదంతో నిండిపోయేది తన దేహం సహితం అనే నినాదాలతో తిరిగేవారని పేర్కొంది. జనవిజ్ఞాన వేదిక రాష్ట్రస్థాయిలో నిర్వహించి చెకుముకి సంబరాల్లో ఆయన ఎన్ఐటి వరంగల్లో పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారని తెలిపింది. ప్రకృతి పట్ల ఉన్న ప్రేమ మనందరికీ స్ఫూర్తిదాయకమని, ఆయన లేని లోటు ఎవరూ పూడ్చలేనిదని పేర్కొంది. నివాళులర్పించినవారిలో జెవివి రాష్ట్ర ఉపాధ్యక్షులు అలవాల నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు వి.మోహన్, సీనియర్ నాయకులు ఎస్వీఆర్ పురుషోత్తమరావు, రామకృష్ణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## లోకల్ లారీకు కోల్ లోడింగ్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి

### - మంత్రి పొంగులేటిని కలిసిన 14 టైర్స్ లారీ టిప్పర్ ఓనర్స్ నాయకులు

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 12 ః



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో లోకల్ లారీలకు కోల్ లోడింగ్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ మణుగూరు 14 టైర్స్ టిప్పర్ లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోషియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసి కోరినట్లు శనివారం తెలిపారు. ఈ నెల 11న మణుగూరు మండల పర్యటనకు విచ్చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసిన సందర్భంగా లోకల్ లారీలకు బొగ్గు లోడింగ్ ఇచ్చేలా చూస్తానని మంత్రి చెప్పారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, ఎంపీ పొరిక బలరాం నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్, అసోసియేషన్ అధ్యక్షులు దుగ్గంపూడి ఈశ్వర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి తటవర్తి నాగభూషణం, కోశాధికారి శాంతకుమార్, పితాని రామసత్యనారాయణ, పి.సాంబశివరావు, సీహెచ్ రమేష్, ఎస్కే.అబ్దుల్ హాకీం, బొడ్డు నరేష్, కె.బనాకర్, కె.చక్రవర్తి, ఎన్.నాగేందర్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## వనజీవి రామయ్య మృతికి సంతాపం

లక్ష్మీదేవి పల్లి ఏప్రిల్ 12 ప్రభాతవార్త:

సామాన్య కుటుంబంలో జన్మించి విద్యార్థి దశ నుంచి పర్యావరణం పట్ల మక్కువ పెంచుకొని మొక్కలు ఒక మానవాళికే కాకుండా జీవ చరరాశులు ఈ విశ్వానికి దిక్సూచిగా నిలబడతాయని తన తుది శ్వాస వరకు విత్తనాలు చల్లడం మొక్కలు నాటడం వాటిని సంరక్షించడమే తన జీవిత అర్థం పరమార్థమని నమ్మిన ప్రపంచ పర్యావరణ ప్రేమికుడు మన తెలుగు బిడ్డ కావడం. అది మన ఉమ్మడి ఖమ్మం జిల్లా బిడ్డ కావడం నిజంగా ఈ గడ్డమీద జన్మించిన మనందరం గర్వ కారణం గా భావించాలి. వారి ఆశయ సాధన కోసం మనమందరం మొక్కవోని దీక్షతో మొక్కలు నాటే ప్రక్రియను మనమందరం నిత్య దైనందిన జీవితంలో పాటించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తూ మన తర్వాతి తరానికి కూడా మార్గదర్శకంగా ఉండే విధంగా ప్రపంచ పర్యావరణాన్ని కాపాడడంలో కంకణ బదులు కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేస్తూ వారికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ భగవంతుడు వారి పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూర్చాలని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని లగడపాటి రమేష్ చంద్ తెలిపారు.

## కారేపల్లిలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

కారేపల్లి,ఏప్రిల్ 12 ప్రభాతవార్త:

మండల కేంద్రమైన కారేపల్లిలో హనుమాన్ జయంతి వేడుకలు శనివారం భక్తులు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.కారేపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో హనుమాన్ గుడిలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.హనుమాన్ జయంతి సందర్భంగా మందిరం వద్దనుండి కారేపల్లి లోని పురవీధుల్లో భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.



## అక్రమ ఇసుక రవాణకు పాల్పడితే కఠిన చర్యలు

### - సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు

పినపాక ప్రభాతవార్త, ఏప్రిల్ 12:



అక్రమంగా ఇసుక రవాణకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఇ బయ్యారం సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు హెచ్చరించారు. రాత్రి సమయంలో ప్రజలకు ఇబ్బందులు కలిగేలా ఎలాంటి కార్యకలాపాలు నిర్వహించిన, అదేవిదంగా ఏ సమయంలో అయినా తమ వాహనాలతో శబ్దంతో ఇబ్బందులు కల్పించిన కేసులు నమోదు చేసే కఠిన చర్యలు తీసుకుంటామని సి ఐ వెంకటేశ్వరరావు హెచ్చరించారు. ముఖ్యంగా రాత్రి సమయంలో అధికారుల కన్నుకప్పి అక్రమంగా ట్రాక్టర్లతో పెద్దవాగు నుంచి ఇసుక రవాణా చేస్తున్న విషయం పోలీస్ శాఖ దృష్టికి వచ్చిందని. అక్రమంగా ఇసుక తోలకాలకు పాల్పడితే ట్రాక్టర్లతో పాటు, డ్రైవర్,ఓనర్ లపై కేసు నమోదు తప్పదని హెచ్చరించారు.రాత్రి సమయంలో కొందరు ట్రాక్టర్ యజమానులు మైనర్ పిల్లలకు మద్యం తాపించి అక్రమంగా ఇసుక తోలకాలు చేస్తున్నట్లు సమాచారం వచ్చిందని అటువంటి వాటిని సహించబోమని ఆయన తెలిపారురాత్రి సమయంలో అక్రమంగా ఇసుక తోలకాలు తోలితే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.

## వనజీవి రామయ్య మృతిపట్ల సంతాపం

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 12 ః



పద్మశ్రీ అవార్డు గ్రహీత, వనజీవి రామయ్య మృతిపట్ల శ్రీ మొల్ల స్వచ్ఛందసేవాసంస్థ నిర్వాహకులు శనివారం సంతాపం తెలిపారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం సుధాకర్‌రెడ్డి, బీఆర్ఎస్‌పార్టీ నాయకులు నూకారపు రమేష్, మున్నూరుకాపు సంఘం నాయకులు వలసాల వెంకటరామారావు, జి.సత్యనారాయణ, కె.వెంకటేశ్వర్లు, ఎన్.వీరయ్య, డి.కుమారస్వామి, భిక్షపతి, తిరుపతి, శిరీష, తరంగిణి, రాజ్‌కుమార్, మంగాభారతి, బి.సుధాకర్, అంజయ్య, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కుంజా బొజ్జి వర్ధంతి

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 12 ః



మణుగూరు పట్టణంలోని సీపీఎం కార్యాలయం నందు మాజీ ఎమ్మెల్యే, సీపీఎం రాష్ట్ర నాయకులు కుంజా బొజ్జి వర్ధంతి కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రేపాకుల శ్రీనివాస్, సత్రపల్లి సాంబశివరావు, గద్దల శ్రీనివాస్, మడివి రమేష్, జి.భీమయ్య, జి.రమేష్, నర్సయ్య, నాగేశ్వరరావు, ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.




## నూతన బస్ సెల్టర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



అశ్వాపురం, ప్రభాతవార్త, ఏప్రిల్ 12:

మండల పరిధిలోని రామచంద్రపురం గ్రామపంచాయితీ లో మెయిన్ రోడ్డు పక్కన నూతనంగా ఐటీసీ, సిఎస్ఆర్ నిధులు పది లక్షల రూపాయల తో నిర్మించిన బస్ సెల్టర్ ని శనివారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు. అనంతరం బస్ సెల్టర్ ప్రాంగణంలో ఒక మొక్కను నాటి ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి ఇంట్లో ఒక మొక్కని నాటాలని ఏ ఊరు ఐతే మొక్కలతో పచ్చగా ప్రసిద్ధి చెందుతుందో ఆ గ్రామ ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని ఎమ్మెల్యే పాయం అన్నారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం తహశీల్దార్ స్వర్ణ,ఎంపీవో ముత్యాలరావు, ఐటిసి పీఆర్వో చెంగాల్ రావు,నెల్లిపాక సొసైటీ అధ్యక్షులు తుక్కాని మధుసూదన్ రెడ్డి, అశ్వాపురం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, బూరెడ్డి వెంకటరెడ్డి, ఏనుగు కృష్ణారెడ్డి, తూము వీరరాఘవులు, కొండలరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బీఆర్.అంబేద్కర్ జయంతిని విజయవంతం చేయాలి



మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 12 ః

ఈ నెల 14న మణుగూరు పట్టణంలో నిర్వహించే డాక్టర్ బీఆర్. అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో ప్రతిఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని మణుగూరు మండల మాలమహానాడు అధ్యక్షులు వేర్పుల నరేష్ కోరారు. ఆయన శనివారం మణుగూరు పట్టణంలోని మున్నూరుకాపు సంక్షేమ సంఘం కార్యాలయం వద్ద సంఘం నాయకులను కలిసి జయంతి కార్యక్రమానికి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రపంచ మేధావి డాక్టర్ బీఆర్.అంబేద్కర్ జయంతిని అందరం కలిసి విజయవంతంగా నిర్వహించుకుందామని, అన్నివర్గాల ప్రజలు కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు మండల ప్రధాన కార్యదర్శి బూర్గుల సతీష్, వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి వెంకట్, వేర్పుల సురేష్, మున్నూరుకాపు సంఘం ప్రధాన కార్యదర్శి గాండ్ల సురేష్, పీఏసీఎస్ డైరెక్టర్ మామిడిపల్లి సీతారాములు, దాచేపల్లి శ్రీనివాస్, బత్తుల శ్రీనివాస్, పులిశెట్టి బాబు, కాట్రగడ్డ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో పలువురు ఎస్సైలు బదిలీలు

కొత్తగూడెం క్రైం, ఏప్రిల్ 12 – ప్రభాతవార్త:

జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో పనిచేస్తున్న ఎస్సైలను బదిలీ చేశారు. ప్రస్తుతం వేకెన్సీలు ఉన్న ఎస్సై జి. స్వప్నను భద్రాచలం టౌన్ పోలీస్ స్టేషన్‌కు అటాచ్ చేశారు. భద్రాచలం టౌన్‌పీఎస్ ఎస్సై విజయలక్ష్మిని వీఆర్ భద్రాద్రి కొత్తగూడెంకు బదిలీ చేశారు. వీఆర్ భద్రాద్రి కొత్తగూడెంలో ఉన్న సురేష్‌ను ఐటీ కోర్‌కు, ఈఆర్‌లో ఉన్న ఎస్సై రతీష్‌ను కొత్తగూడెం ఓఎస్డీ కార్యాలయానికి బదిలీ చేశారు. ఎస్సై రాణా ప్రతాప్‌ను ఓఎస్డీ కార్యాలయానికి, ఇల్లెందు ఎస్సై సందీప్‌ను వీఆర్‌కు బదిలీ చేశారు. ఎస్సై శ్రీనివాసరెడ్డిని ఇల్లెందుకు బదిలీ చేశారు. ఐటీ కోర్ ఎస్సై గా ఉన్న శ్రావణ్‌కుమార్‌ను భద్రాచలం టౌన్ 2వ ఎస్సైగా బదిలీ చేశారు. వీఆర్‌లో ఉన్న ఎస్సై బి.కిషోర్‌ను కొత్తగూడెం టూటౌన్‌కు బదిలీ చేశారు.

## మహనీయుడు కుంజా బొజ్జి

సారపాక, ప్రభాతవార్త :



భద్రాచలంలో మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి సొంత ఇల్లు కూడా నిర్మించుకోలేని మహనీయుడు కుంజా బొజ్జి అని సిపిఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం కుంజా బొజ్జి 4వ వర్ధంతిని పురస్కరించుకుని చిత్రపటానికి సారపాక సీపీయం కార్యాలయంలో ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బత్తుల మాట్లాడుతూ ...భద్రాచలం నియోజకవర్గం తోపాటు రాష్ట్రవ్యాప్తంగా ఆదివాసి గిరిజనుల యొక్క హక్కుల కోసం నిరంతరం పోరాటం ఉద్యమాలు చేసిన గొప్ప నాయకుడు కుంజా బొజ్జి అని, మూడుసార్లు అసెంబ్లీకి గెలిచి ప్రజా సమస్యలను అసెంబ్లీలో గళం ఎత్తి ప్రజా సమస్యలు పరిష్కారం దిశగా ప్రసంగం ఉండేదని తునికాకు పోరాటం గాని పోడు భూముల పోరాటంలో గాని భద్రాచలం పట్టణంలో స్థానిక సమస్యల పైన బూర్గంపాడు మండలంలో కూడా బొజ్జి ఎంతో సహకారాన్ని అందించారని, నిరంతరం ప్రజా ఉద్యమంలోనే ఉండేవారని పోలవరం ప్రాజెక్టు విషయంలో కూడా ప్రజల తరపున పోరాటం చేశారని గోదావరి వచ్చినప్పుడు అధికారుల దృష్టికి తీసుకెళ్లే వారిని అనేక ఉద్యమాల్లో ముందుండి పోరాటం చేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్కె అబిదా, కనకం వెంకటేశ్వర్లు, ఎస్‌డీ హుస్సేన్, కవులూరి నాగమణి, మేన మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 14 నుండి 20 వరకు డివైఎఫ్ఐ యువ చైతన్య సైకిల్ యాత్రను జయప్రదం చేయండి:

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:-

యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ఏప్రిల్ 14 నుండి 20 వరకు భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యం లో డ్రగ్స్ గంజాయి వద్దు మన ఆరోగ్యం ముద్దు, ఆన్లైన్ బెట్టింగులు వద్దు మన కుటుంబం ముద్దు, రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి అనే నినాదంతో 350 కిలోమీటర్లు 60 గ్రామాలు కలుపుకొని యువ చైతన్య సైకిల్ యాత్ర నిర్వహిస్తున్నట్లు జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ అన్నారు. శనివారం పోచంపల్లి పట్టణ కేంద్రంలో సైకిల్ యాత్ర పోస్టర్ ఆవిష్కరణ చేసి అనంతరం వారు మాట్లాడుతూ..... హైదరాబాద్ మహానగరానికి కూతవేటు దూరంలో ఉన్న యాదాద్రి భువనగిరి జిల్లాలో యదేచ్ఛగా డ్రగ్స్ గంజాయి ఆన్లైన్ బెట్టింగ్ విపరీతంగా సాగుతుందని 17 సంవత్సరాల నుండి 40 సంవత్సరాలలోపు యువకులు వీటికి బానిసలుగా మారి బంగారం లాంటి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఏడు రోజులపాటు నిర్వహించే యువ చైతన్య సైకిల్ యాత్ర జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు వీరితోపాటు నాయకులు మంచాల మధు, దుబ్బాక జగన్, పెండెం రాజు, మక్క రజినీకాంత్, ఎర్రవల్ల సాయి, వంగూరి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై పోరాడిన వ్యక్తి శ్రీకాంత్

**- వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం**

కారేపల్లి ఏప్రిల్ 12 ప్రభాతవార్త:



నిత్యం ప్రజలు ఎదుర్కొంటున్న దైనందిన ప్రజా సమస్యలపై పోరాడుతూ కార్మిక కర్షక ఐక్యతే లక్ష్యంగా పనిచేసిన ప్రజల మనిషి ఎర్ర శ్రీకాంత్ అని సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం కొనియాడారు. సిపిఎం సింగరేణి మండల జనరల్ బాడీ సమావేశం రాగల మంగయ్య అధ్యక్షతన భాగం రామ నరసయ్య భవనంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఎం ఆల్ ఇండియా మహాసభల్లో పాల్గొని చనిపోవడం అనేది నిత్యం ప్రజల కోసమే తపించాడు అనటానికి నిదర్శనమని తెలిపారు.. ప్రజలలో పనిచేసిన తీరు ప్రజలను కదిలించిన తీరు ఉద్యమాన్ని నిర్మించిన ఆదర్శం నేటి యువతకు కమ్యూనిస్టు కార్యకర్తలకు స్ఫూర్తినిస్తుందని పేర్కొన్నారు. ఈనెల 16న పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్ర శ్రీకాంత్ గారి సంస్మరణ సభ ఖమ్మం లో జరుగుతుందని దీనిలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఎర్ర శ్రీకాంత్ చిత్రపటానికి భూక్యా వీరభద్రం పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే నరేంద్ర, డివిజన్ కమిటీ సభ్యురాలు కొండబోయిన ఉమావతి, మండల కమిటీ సభ్యులు యనమనగండ్ల రవి మండల ఏకాంబరం అజ్మీర శోభన్ బాబు దాసరి మల్లయ్య గుగ్గం ఎంకన్న వల్లభనేని మురళి వల్లే బోయిన కొండలరావు, ఎండి. ఇస్మాయిల్, లక్ష్మణ్, కేశగానే ఉపేందర్, కల్తీ రామచంద్రయ్య, సీనియర్ నాయకులు తుమ్మోజు రామ్మూర్తి, మన్నెం బ్రహ్మయ్య, ఎర్రిపూతు భద్రయ్య, పొట్టకాయల రమేష్, కరపటి సీతారాములు, షేరు లలితమ్మ, ఆరెల్లి శ్రీరాములు, బాగా వెంకట అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గురుకుల కళాశాల వార్షికోత్సవ వేడుకలు

అన్నపురెడ్డిపల్లి/ చంద్రుగొండ ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల కళాశాల వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. గురుకులం ప్రిన్సిపల్ టి బాల రాజు జ్యోతి ప్రజ్వలన వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకుల కళాశాల 1984లో ప్రారంభమైందని అప్పటినుండి ఇప్పటివరకు గురుకులంలో ఎంతో మంది విద్యను అభ్యసించి ఉన్నత స్థాయిలో ఉన్నారని, మన గురుకుల విద్యార్థి ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించిన చరిత్ర మన గురుకులానికి ఉన్నదని, ప్రతి ఒక్క విద్యార్థి పూర్వ విద్యార్థులను ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి శ్రీ గురుకులానికి మన గురుకులం ఎంపికైందని . విద్యార్థుల అభివృద్ధి కోసం ప్రభుత్వం గురుకులాలకు అన్ని రకాలుగా మౌలిక వసతులు ఏర్పాటు చేస్తుందని, దీనిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని గురుకులంలో ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతుల ప్రధానం చేశారు. విద్యార్థుల సాంస్కృతి కార్యక్రమాలు ఆహ్లాదంగా అలరించాయి. ఈ కార్యక్రమంలో స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ సిహెచ్ చంద్రశేఖర్, వైస్ ప్రిన్సిపల్ బాలకృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లెందు వార్త

**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

## వరంగల్ సభను విజయవంతం చేయండి: హరిప్రియ

ఇల్లందు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:



వరంగల్ లో ఈనెల 27న, జరుగు బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ రజితోత్స వ సభను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే హరిప్రియ పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని సుభాష్ నగర్ వద్ద బాలాజీ ఫంక్షన్ హాల్ లో జరిగిన సన్నాహక సమావేశంలో ఆమె మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను మరిచి ప్రభుత్వ భూములను అమ్ముతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ పట్ల సొంత కార్యకర్తలే సంతృప్తితో ఉన్నారన్నారు. ప్రజల్లో కూడా పూర్తి వ్యతిరేకత నెలకొందని, రాబోయే కాలంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. వరంగల్ సభకు నియోజకవర్గ వ్యాప్తంగా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ దిండిగల రాజేందర్, నాయకులు ఎస్.రంగనాథ్, సిలువేరు సత్యనారాయణ, దేవీలాల్ నాయక్, ప్రమోద్, బావ్ సింగ్, శీలం రమేష్, రేణుక, పరుచూరి వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## డా.బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలి

ఇల్లందు అర్బన్, ప్రభాతవార్త:



భారత రాజ్యాంగ నిర్మాత డా. బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఏరియా జియం వీసం కృష్ణయ్య అన్నారు. శనివారం స్థానిక జియం కార్యాలయంలో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల నిర్వహణ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇల్లందు ఏరియాలో ఏప్రిల్ 14న డా. బిఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలను పురస్కరించుకొని జెకె కాలనీ బస్ స్టాప్ ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద జయంతి వేడుకలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అలాగే సాంస్కృతిక కార్యక్రమాలు, ఉద్యోగులు, విద్యార్థిని, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు ఉంటాయని పేర్కొన్నారు. ఉద్యోగులందరూ పాల్గొని అంబేద్కర్ జయంతి వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఏరియా ఇంజనీర్ ఆర్.వి నరసింహరాజు, డిజిఎం (పర్సనల్) జీవి. మోహనరావు, డీజీఎం వర్క్ షాప్ నాగరాజు నాయక్, డివై ఎస్ఇ (సివిల్) వెంకటేశం, ఎస్సీ లైజనింగ్ అధికారి కె. శ్రీనివాసరావు, ఎస్టి లైజనింగ్ అధికారి ఉండం బ్రహ్మం, ఎస్సీ,ఎస్టీ అసోసియేషన్ కమిటీ సభ్యులు వి. కిషన్, బి. రామారావు, బి. శ్రీనివాస్, ఎల్. ఈర్య, ప్రభాకర్, వెంకటేశ్వర్లు, శంకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలిగిస్తున్న మోదీ ప్రభుత్వం...

**- దేశంలో స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడ్డాయి**

**- అధికారం కోసం కులాలు, మతాలను వాడుకొంటూ ప్రజల ఐక్యతను విచ్ఛిన్నం చేస్తున్న బీజేపీ**

**- సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం**




**పాల్వంచ టౌన్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:**

భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందాం-దేశాన్ని రక్షించుకుందాం నినాదంతో మార్చి 23 భగత్ సింగ్ వర్ధంతి నుండి ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి వరకు భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ సమితి పిలుపులో భాగంగా సీపీఐ పట్టణ, మండల సమితి ఆధ్వర్యంలో శనివారం పాల్వంచలో నిరసన తెలిపారు. స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్ నుండి నిరసన ప్రదర్శన నిర్వహించి అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం మాట్లాడుతూ... మూడోవ సారి అధికారం చేపట్టిన రోజు నుంచి రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలిగించే విధంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందని విమర్శించారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ లాంటి అనేక మంది యువకులు, దేశ స్వాతంత్రం కోసం ప్రాణత్యాగం చేశారునీ. కులం, మతం కన్నా దేశం మిన్న అని భావించారు, కాని నేటి పాలకులు అధికారం కోసం కులాన్ని, మతాన్ని వాడుకొంటూ ప్రజల ఐక్యతను విచ్ఛిన్నం చేస్తున్నారని అన్నారు. 370 ఆర్టికల్ రద్దు, ట్రిపుల్ తలాక్ రద్దు, వక్ఫ్ చట్ట సవరణ లాంటి విషయంలో అందరినీ విశ్వాసంలోకి తీసుకోకుండా ఏకపక్షంగా చట్టాలు చేస్తూ మైనార్టీలను అభద్రతాభావానికి గురిచేస్తున్నారునీ, దేశంలో స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడ్డాయినీ, ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు బనాయిస్తు నిర్బంధాలకు గురిచేస్తున్నారు విమర్శించారు. సిబిఐ, ఇ.డి, ఎలక్షన్ కమీషన్ తదితర రాజ్యాంగ సంస్థలను దుర్వినియోగపరుస్తూ ప్రతిపక్షాలను లొంగదీసుకోవడానికి వీటిని ఉపయోగించుకుంటున్నారని తెలిపారు. సమాఖ్య స్ఫూర్తికి విఘాతం కలిగిస్తూ, రాష్ట్రాల హక్కులను హరించి వేస్తూ, గవర్నర్ల జోక్యం పెరిగి, ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలను ఇబ్బందులకు గురిచేస్తున్నారు ఆరోపించారు. దక్షిణ ఉత్తర రాష్ట్రాల మధ్య వివక్షత ప్రదర్శిస్తూ, రెండు ప్రాంతాల మధ్య విద్వేషాలు పెంచే చర్యలు చేపడుతున్నారు. సంవత్సరానికి కోటి ఉద్యోగాలు ఇస్తామన్న బిజెపి 10 ఏండ్ల కాలంలో కొత్త ఉద్యోగాలు ఇవ్వక పోగా ఉన్న ఉద్యోగాలను తీసివేస్తున్నారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు పట్టణ సహాయ కార్యదర్శి ఉప్పుశెట్టి రాహుల్ సిపిఐ ప్రజాసంఘాల నాయకులు అన్నారపు వెంకటేశ్వర్లు, చెన్నయ్య, మడుపు ఉపేంద్ర చారి, వైఎస్ గిరి, వేములపల్లి శ్రీను, శీతి రెహమాన్, బీవీ సత్యనారాయణ, కోరే కృష్ణ, కాసర్ల రామారావు, వర్క్ అజిత్, బిక్కులాల్, కొంగర అప్పారావు, అమృతరావు, ఆదినారాయణ, దామిరెడ్డి క్రాంతి పర్వీన్, లక్ష్మి, వెంకన్న, రమేష్, ఎర్రగడ్డ ప్రభాకర్, జి రవి, అల్లి వెంకటేశ్వర్లు, బిల్లా రంగయ్య, గోపి, కరీం, నాయుడు, వెంకన్న, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లిలో సమర్ కోచింగ్ క్యాంప్ ఏర్పాటు చేయాలి...



**రుద్రంపూర్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:**

సింగరేణి సంస్థ కొత్తగూడెం ఏరియా రుద్రంపూర్ జయశంకర్ గ్రౌండ్ నందు ప్రతిసారి ఏర్పాటు చేసినట్లే,సత్తుపల్లిలో కూడా మొదటి సారి సమ్మర్ కోచింగ్ క్యాంప్ ఏర్పాటు చేయాలని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కు ఐ ఎం టీ యూ సి ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి.రజాక్ మెమోరాండం ఇచ్చారు. సత్తుపల్లి పీవీఎన్ఆర్ కాలనీ నందు మొదటి సారి సమ్మర్ కోచింగ్ క్యాంపు ఏర్పాటు చేయాలని కోరుతూ నాయకుల తో కలిసి రిప్రెజెంటేషన్ ఇవ్వడం జరిగింది. ఈసారి కూడా సమ్మర్ కోచింగ్ క్యాంప్ లో సాఫ్ట్ బాల్,కొత్తగా కలుపుతూ (గతంలో ఉన్నటువంటి వాలిబల్ అథ్లెటిక్స్, ఫట్బాల్, హాకీ, కిక్ బాక్సి ంగ్ )ఏర్పాటు చేసి మరికొన్ని ఆటలు పెంచే విధంగా చూడాలని పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆడడం ద్వారా వారు చురుకుగా ఉంటారని, కొన్ని ఆటలు పెంచినచో ఎక్కువ మంది పిల్లలు వచ్చి ఆడుకునే అవకాశం ఉంటుందని కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి ద్వారా తమరుకు తెలియజేయడం జరుగుతుంది. అలాగే సత్తుపల్లి కాలనీలో గతవారం దొంగలు తాళం వేసిన ఇండ్లలో దూరి లక్షల రూపాయలు దొంగతనం చేసి బీభత్సం సృష్టించడం జరిగింది, కాలనీవాసులు,ఉద్యోగుల కుటుంబ సభ్యులు భయాందోళనకు గురవుతున్నారు, అందుకుగాను కాలనీలలో మంచి క్వాలిటీ గల సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, అలాగే, కొత్తగూడెం ఏరియా, కార్పొరేట్ లలో కారుణ్యం ఇన్వాల్యుడ్ పొందిన కార్మికుల పిల్లలకు కొత్తగూడెం ఏరియాలోని ఎం.వి.టీ.సీ, నందు ట్రైనింగ్ ఇవ్వాల్సి ందిగా కొత్తగూడెం ఏరియా జి.ఎంను కోరడం జరిగింది.

# పేటలో హనుమాన్ శోభాయాత్ర

**అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:**



మండల కేంద్రం అశ్వారావుపేటలో విశ్వహిందుపరిషత్ ఆధ్వర్యంలో హనుమాన్ శోభాయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. హనుమంతుడు సీతమ్మకోసం అడవులకు తిరుగుతూ సీతమ్మ జాడ తెలుసుకున్న రోజు కాబట్టి ఈ రోజు మన హిందు బంధువులు అందరూ కలిసి హనుమాన్ విజోత్సవ కార్యక్రమం జరుపుకోవడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ నేపథ్యంలో పట్టణంలో పలు వీధుల గుండా జై శ్రీరామ్, జై హనుమాన్ నినాదాలతో ర్యాలీ నిర్వహించారు.

# ఆశల పల్లకిలో రాజీవ్‌యువ వికాస్ ధరఖాస్తుదారులు

**దమ్మపేట,ఏజెన్సీ,ఏప్రిల్ 12, ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల కోసం రాజీవ్‌యువ వికాస్ పథకం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తానని చెప్పటంతో రాజీవ్‌యువ వికాస్ పథకానికి ధరఖాస్తుచేసుకున్న నిరుద్యోగా యువత అశగా ఎదురుచూస్తున్నారు.ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం,ఉచిత బస్సు,ఉచిత విద్యుత్,రైతు రుణమాఫీ,వంటి పథకాలు అమలుచేస్తుండటంతో రాష్ట్ర ప్రభుత్వం పై నమ్మకంతో రాజీవ్‌యువ వికాసానికి ధరఖాస్తు చేసుకున్న నిరుద్యోగులు అశతో ఉన్నారు.ఈ పథకం అందరికి వర్తింప చేస్తారా లేక కొంత మందిని మాత్రమే ఎంపిక చేస్తారా విధివిధనాలు తెలియక మీ మాంసలో ఉన్నారు.రాజీవ్ యువవికాసానికి ఎంపిక ఐన లబ్ధి దారులకు బ్యాంకుల ద్వారా సబ్సిడి అందించనుండటంతో అభ్యర్ధులు తమ అర్ధిక పరిస్థితులను అనుకూలంగా మార్చుకుని కుటుంబ జీవనం సాగించాటానికి దోహదపడుతుందని బావిస్తున్నారు.ధరఖాస్తు చేసిన వారు ఎవ్వరికి వారు తమకు అర్హత ఉంది తమకు పథకం వర్తిస్తుందని అశగా ఎదురుచూస్తున్నారు.ఏది ఏమైన పూర్తి విధి విధానాలు తెలిసే వరకు ధరఖస్తుదారులు ఎంపిక కోసం ఇంకా కొద్ది రోజులు ఉత్కంఠ తో ఎదురు చూడక తప్పదు.




# దమ్మపేట మండల జానపద కళాకారుల సంఘ అధ్యక్షునిగా తోట మల్లేశ్వరరావు నియామకం

**దమ్మపేట, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:**



జానపద కళాకారుల సంఘ దమ్మపేట మండల అధ్యక్షునిగా తోట మల్లేశ్వరరావు నియామకం కావడం జరిగింది. శనివారం జానపద కళాకారుల సంఘ ప్రధాన కార్యదర్శి ఎస్ లింగన్న ఆధ్వర్యంలో నియోజకవర్గ కేంద్రమైన అశ్వారావుపేటలోని గిరజన భవన్‌లో జరిగిన కార్యక్రమంలో దమ్మపేట మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షునిగా తోట మల్లేశ్వరరావుకి ఈ సభలో నియామక పత్రం అందుకున్నారు. అదే విధంగా ఈ కమిటీలో ప్రధాన కార్యదర్శిగా మురహరి నాగరాజు, సెక్రటరీగా మోదుంపురపు వెంకటేశ్వరరావు, గౌరవ సలహాదారునిగా ఏపూరి పీరయ్యలను కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మల్లేశ్వరరావు మాట్లాడుతూ అంతరించిపోతున్న జానపద కళలకు పూర్వవైభవం తీసుకువచ్చి కళారూపాలన్నింటిని ఒకే వేదికపైకి తీసుకురావాలన్న లక్ష్యంతో ఈ సంఘాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషించదగ్గవిషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు రవి, గద్దర్ భాష, జానకీరామ్, రాము, రవిప్రసాద్, పుల్లారావు, శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

# కళాకారుల సమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**అశ్వారావుపేట అర్బన్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:**



మండల కేంద్రం అశ్వారావుపేట గిరిజన భవన్‌లో శనివారం జరిగిన జానపద కళాకారుల సమ్మేళన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు మూర్తుజా, ఉద్యమ కళాకారులు బొందుల శేషగిరిరావు ఆధ్వర్యంలో 12వ జానపద కళాకారుల సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జారె కళాకారులను ఉద్దేశించి మాట్లాడారు. కళల యొక్క ప్రాముఖ్యత, అవి సమాజం చూపే ప్రభావాన్ని గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలతో కళాకారులు ఉర్రూతలు ఊగించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా సిపిఐ నిరసన

**అశ్వారావుపేట అర్బన్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:**

బిజెపి చేసిన వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా మండల కేంద్రం అశ్వారావుపేటలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఐ ఆధ్వర్యంలో శనివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ సలీమ్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటిఇ నుండి ప్రజావ్యతిరేక కార్యాక్రమాలు చేస్తూ ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటుందని అన్నారు. అనాదిగా కొనసాగుతున్న వక్ఫ్ చట్టాన్ని బిజెపి ఇష్టారాజ్యంగా మార్పులు చేయడంతగదని అన్నారు. ఇప్పటికైనా బిజెపి తమ వైఖరిని మార్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గన్నెన రామకృష్ణ, నూకవరపు విజయ్‌కాంత్, బలరామ్, సత్యవతి, రిజ్వాన, సూర్యకుమారి తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప జన్మదిన వేడుకలను విజయవంతం చేయండి

- మొండ్రు పుల్లయ్య గురుస్వామి

కామేపల్లి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :




అయ్యప్ప ట్రస్ట్ ఆధ్వ ర్యంలో కామేపల్లి శిరిడి సాయి బాబా మందిరంలో ఈనెల 14న అయ్యప్ప పుట్టిన రోజు వేడుకలను నిర్వహిస్తున్నట్లు మొండ్రు పుల్లయ్య గురుస్వా మి, ట్రస్ట్ ఆర్గనైజర్ ఆరుద్ర బ్రహ్మచారి శనివారం తెలిపా రు.వేడుకలను పురస్కరించు కొని ఉదయం 9 గంటలకు కుంకుమ పూజ,12 గంటలకు పడిపూజ, మధ్యాహ్నం 1 గం టకు మహా అన్నదాన కార్యక్ర మాన్ని నిర్వహిస్తున్నట్లు తెలి పారు.స్థానిక ఎస్సై బి.సాయి కుమార్ వేడుకలను ప్రారంభి స్తారని తెలిపారు.వేడుకల విజయవంతం కోరుతూ రూ పొందించిన ప్రచార పోస్టర్లను ఎస్సై సాయి కుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరి గిందన్నారు.కామేపల్లి, కారేప ల్లి, రఘునాథపాలెం, ఏన్కూ రు మండలాలకు చెందిన గురుస్వాములకు మూడవ సంవత్సరం కూడా సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.తాళ్లూరి జనార్దన్ గురు స్వామితో పాటు అయ్య ప్ప గురు స్వాములు, తిరుపత మ్మ తల్లి గురు స్వాములను సాంప్రదాయబద్ధంగా సన్మానిం చడం జరుగుతుందన్నారు.భ క్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ వేడుకలను విజయవంతం చేయాలని వారు కోరారు.ఈ మేరకు ప్రచారం కూడా నిర్వహి స్తున్నట్లు వారు తెలిపారు.

## జర్నలీస్టులకు సన్మానం

తల్లాడ, ఏప్రిల్ 12, ప్రభాతవార్త



తల్లి పేరుతో ఏర్పాటు చేసుకున్న మా రత్నమ్మ సొసైటీ నిర్వాహకుడు, యూ ట్యూబర్ ఇస్నేపల్లి శ్రీనివాస్‌కు ఇటీవల డాక్టరేట్ రావడం పట్ల తల్లాడ జర్నలీస్టులు సన్మానించారు. అలాగే ఓ దిన పత్రికలో జర్నలిస్టుగా పనిచేస్తూ మూడు జిల్లాలకు ఆర్ఎంగా పదోన్నతి దక్కించుకున్న దాసరి శ్రీనివాస్‌ను కూడా జర్నలీస్టులు సన్మానించి, జ్ఞాపిక అందజేశారు. ఈ సందర్భంగా వారు తల్లాడ మండలానికి గుర్తింపు తీసుకురావాలని, 20 ఏళ్లు ఓ దినపత్రికలో పనిచేస్తూ మూడు జిల్లాలకు ఆర్ఎంగా పదోన్నతి దక్కడం పట్ల జర్నలీస్టులు వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జర్నలీస్టులు, రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

## అన్నదానాన్ని ప్రారంభించిన ట్రాన్స్‌కో ఎస్ఈ

తల్లాడ, ఏప్రిల్ 12, ప్రభాతవార్త



మండల పరిధిలోని అన్నారుగూడెంలో అంకమ్మ తిరునాళ్ళ సందర్భంగా జాతర కమిటీ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ట్రాన్స్ కో ఎస్ఈ శ్రీనివాసాచారి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్న దాన కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా ఎస్ఈ శ్రీనివాసాచారిను పూలమాలలు అందజేసి, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌కో ఎఈ రాయల ప్రసాద్, దేవాలయ కమిటీ చైర్మన్ దొడ్డా శ్రీనివాసరావు, బిజెపి నాయకులు ఆపతి వెంకట రామారావు, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు తుమ్మలపల్లి రమేష్, దేవాలయ కమిటి సభ్యులు మారెళ్ల దేవేందర్, తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు, పేరసాని నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## నంబూరి మధు చిత్రపటానికి నివాళులు అర్పించిన జర్నలిస్టులు

వైరా,ఏప్రిల్12,ప్రభాతవార్త:



వైరాలో నంబూరి మధు ప్రథమ వర్ధంతిని వైరాలో ఆయన కుటుంబ సభ్యులు నిర్వహించారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న వైరా జర్నలిస్టులు నంబూరి మధు చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో ఏపూరి రాజారావు, సూతకాని ప్రేమ్‌చంద్, పులి కృష్ణార్జున్‌రావు, గద్వాల్ రవీందర్, అక్కిశెట్టి రవితేజ, మహేష్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా సీమంతోన్నయనం

తల్లాడ, ఏప్రిల్ 12, ప్రభాతవార్త



మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామంలోని అంగన్‌వాడీ సెంటర్ 3 నందు టీచర్ కట్టా నిర్మల ఆధ్వర్యంలో శనివారం గర్భిణీలకు ఘనంగా సీమంతోన్నయనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలతో పాటు అంగన్‌వాడీ టీచర్లు, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## బానోత్ రాములు భౌతిక కాయానికి నివాళులర్పించిన డిసిసిబి డైరెక్టర్ మల్లిబాబు

కామేపల్లి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన బానోతు రాములు అనారోగ్యంతో శనివారం తెల్లావారు జామున మరణించారు.వారి భౌతిక కాయానికి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ పూలమాలదేసి నివాళులు అర్పించారు.వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి మేమున్నామని భరోసా కల్పించారు.అదే విధంగా పర్యావరణ పరిరక్షకుడు పద్మశ్రీ వనజీవి రామయ్య చనిపోవడం చాలా దురదృష్ట కరమైన విషయమని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఎటువంటి లాభాపేక్ష లేకుండా తన సతీమణితో కలిసి పర్యావరణ పరిరక్షణకు నడుం కట్టి కోటికి పైగా మొక్కలు నాటించి ఎందరికో మార్గదర్శకులు అయ్యారు. వారు మన ప్రాంత వాసి అయినప్పటికీ. వారి పేరు ఖండాంతరాలలో వ్యాపించడం అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. ఎవరైనా కాలాగర్భంలో కలిసిపోవడమే కానీ నిరంతరం ప్రకృతినే ప్రేమిస్తూ, తద్వారా మానవ మనుగడ ను కాపాడుతూ చివరకు ఆ ప్రకృతిలోనే కలిసిపోయిన మహానుభావుడు వన జీవి రామయ్య అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బానోతు నరసింహా నాయక్, భూక్యా నాగేంద్రబాబు నాయక్, పాటిబండ్ల ప్రసాద్, సోమన్న పోయిన మల్లికార్జున్, నాగండ్ల జగ్గయ్య, అంబడిపూడి చిన్న వెంకటేశ్వర్లు, ధనియాకుల రామన్న, బొగ్గారపు రామచంద్రయ్య, శీలం పుల్లయ్య,బానోత్ భీముడు, బానోత్ చందు,బానోత్ గోరియా, బానోతు నాగులు, భానోత్ బాసు,బానోతు రాము, దేరంగుల తిరుపయ్య, రాయల నాగ శంకర్ తదితరులు పాల్గొన్నారు.






### కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## వైరా రింగు రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలి: సిపిఐ

వైరా,ఏప్రిల్12,ప్రభాతవార్త:



వైరా రింగు రోడ్డు వద్ద ప్రమాదకరంగా ఉన్న రోడ్డుపై గుంటలకు మరమ్మత్తులు చేపట్టాలంటే శనివారం రింగు రోడ్డు వద్ద సిపిఐ నిరసన తెలిపింది. సిపిఐ నాయకులు గుంటల వద్దకు వెళ్లి జెండాలు పట్టుకొని ఇలా గుంటలు ఉంటే ప్రయాణం చేసేది ఎలా అంటూ అధికారులు ప్రశ్నించారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు యర్రబాబు, యామాల గోపాలరావు మాట్లాడుతూ అధికారులు వెంటనే గుంటలను మరమ్మత్తులు చేపట్టాలి, లేకపోతే ప్రమాదాలు జరిగే విధంగా గుంటలు ఉన్నాయని ఎలాంటి ప్రమాదం జరిగిన పెద్ద ఎత్తున నష్టం జరగవద్దని వారు అన్నారు. ఇంత పెద్ద గుంటలు రోడ్డుపై ఏర్పడితే అధికారులకు కనిపించడం లేదని ప్రశ్నించారు. ప్రజలు ఈ గుంటల్లో వాహనాలు నడపాలంటే ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇటీవల జరిగిన ఆర్‌టిసి బస్సు ప్రమాదంలో పలువురికి స్వల్ప గాయాలైన సంఘటన కూడా వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి రాఘవరావు, గారపాటి అశోక్, కొండా, షరీఫ్, ఆళ్ల రాంబాబు, మధు, బందారుపల్లి ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ఆధ్వర్యంలో వక్ఫ్‌బోర్డు బిల్లు రద్దు చేయాలని నిరసన

వైరా,ఏప్రిల్12,ప్రభాతవార్త:



వక్ఫ్ బోర్డు ఆమెండ్మెంట్ బిల్లుకు వ్యతిరేకంగా రద్దు చేయాలని సిపిఐ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమాల్లో ముస్లీం సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఐ వైరా నియోజకవర్గ కార్యదర్శి యర్రబాబు, మండల కార్యదర్శి యామాల గోపాలరావుతో కలిసి మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వ్రాసిన భారత రాజ్యాంగానికి నరేంద్ర మోడీ ప్రభుత్వం తూట్లు పొడుసూనత భారతదేశ లౌకికవాదాన్ని దెబ్బతీస్తుందని, వక్స్ చట్టాన్ని రద్దు చేయాలని ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని, ఈ చట్టం వలన ఎంతోమంది పేద ముస్లీంలకు అన్యాయం జరుగుతుందని అన్నారు. నరేంద్రమోడీ ప్రభుత్వం కులమత రాజకీయాలను చేస్తుందని అన్నారు. ఇప్పటికైనా మోడీ ప్రభుత్వం వక్స్‌బోర్డ్ బిల్లును రద్దు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి రాఘవరావు, మోటా కొండా, రామకృష్ణ, షేక్ షరీఫ్, మధు, ఆళ్ల రాంబాబు, బందారుపల్లి ముత్తయ్య, ముస్లీం సోదరులు, షేక్ సొందు సాహెబ్, ఉద్దండు, కౌసర్, షరీఫ్, అఫ్జల్, రైహిన్, ఫిరోజ్, రహీం అక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపం, ప్రారంభోత్సవం

### - పాల్గొన్న ఏరియా జీఎం. షాలేం రాజు

**రుద్రంపూర్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:**

కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎన్. బలరాం (ఐఆర్ఎస్) దత్తత గ్రామమైన పెనగడప గ్రామంను సందర్శించిన సందర్భంలో ఆదేశించిన విధంగా రెవెన్యూ బడ్జెట్ నుండి 90 వేల వ్యయంతో అంబేద్కర్ నగర్ లోని అంగన్వాడి పాఠశాల నందు గ్రంథాలయ నిర్మాణాన్ని మరియు 2.2 లక్షల వ్యయంతో పెనగడప గ్రామంలోని అంగన్వాడి పాఠశాల నందు ఏర్పాటు చేసిన గ్రంథాలయమును ప్రారంభించడం జరిగింది. అనంతరం రామవరం లోని అంబేద్కర్ పార్క్ లో 3.5 లక్షల వ్యయంతో నిర్మించిన వాకింగ్ ట్రాక్, టాయిలెట్స్ ను ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా అక్కడి ప్రజలు అంబేద్కర్ పార్క్ ను ఆధునికరించి వాకింగ్ ట్రాక్ మరియు టాయిలెట్స్ నిర్మాణం ద్వారా అక్కడికి వాకింగ్ కి వస్తున్న వారికి ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని అలాగే ఈ ఆధునికరణ పనులకు సానుకూలంగా స్పందించి పనులను త్వరితగతిన పూర్తి చేయించిన జిఎంకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం రామవరం లోని గణేష్ చౌరస్తా లోని పార్క్ కు 12 లక్షల వ్యయంతో వాకింగ్ ట్రాక్ మరియు టాయిలెట్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా జిఎం గారు మాట్లాడుతూ... సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం (ఐఆర్ఎస్) పర్యటనలో ఆదేశించిన ప్రకారం గ్రంథాలయ ఏర్పాట్లను చేయాలని తెలిపిన ప్రకారం ఎజిఎం(సివిల్) సిహెచ్.రామకృష్ణ కు తెలిపిన వెంటనే వారు వారి బృందంతో త్వరిగతిన పనులను పూర్తి చేసినందుకు వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ గ్రంథాలయాలను పెనగడప గ్రామంలోని నిరుద్యోగ యువత వినియోగించుకోవాలని అలాగే చిన్నారులకు వినోదాత్మక పాఠ్య పుస్తకాలను ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే అంగన్వాడి లోని చిన్నారులకు కుర్చీలు లేక ఇబ్బంది పడుతున్నామన్న వారి విజ్ఞప్తికి మా వంతు సహాయంగా 20 కుర్చీలను వితరణ చేస్తున్నామని తెలియజేశారు. రామవరం లోని ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు అక్కడ నివసిస్తున్న ప్రజలకు అందుబాటులో ఉన్న అంబేద్కర్ పార్క్, గణేష్ చౌరస్తాలోని పార్క్ లను ఆధునికరణ కొరకు కార్మిక ప్రతినిధులు మరియు రాజకీయ ప్రతినిధుల ద్వారా అనేక పర్యాయాలు వారి విజ్ఞప్తులను తెలియజేస్తూ దరఖాస్తులను ఇచ్చినారు ఇట్టి దరఖాస్తులను ఉన్నతాధికారులతో మాట్లాడి ఈ ఆధునికరణ పనులను చేపట్టడం జరిగిందని ఈ పార్కులను వీక్షకులు అందరూ వినియోగించుకొని వారి ఆరోగ్యాలను మెరుగుపరుచుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిఎంతో పాటు కొత్తగూడెం ఏరియా ఏఐటియుసి వైస్ ప్రెసిడెంట్ కే.రాములు, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఎస్ ఓ టి జి ఎం జీవీ కోటిరెడ్డి, ఏరియా ఇంజనీర్ కే సూర్యనారాయణ రాజు, ఎజిఎం(సివిల్) సిహెచ్ రామకృష్ణ, డిజిఎం (పర్సనల్) బి. శివ కేశవరావు, సివిల్ అధికారులు అచ్యుతరామయ్య, రాజారాం, యూనియన్ ప్రతినిధులు ఆకునూరి కనకరాజు, రాజశేఖర్ ఫిట్ సెక్రటరీ సిహెచ్ సాగర్, ఇతర ఉన్నతాధికారులు, యూనియన్ ప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## కోటి మొక్కల పద్మశ్రీ ఇకలేరు..

### - సంతాపం తెలిపిన టిజీ ఐడిసి చైర్మన్ ఎమ్మెల్యే...

**సత్తుపల్లి ఏప్రిల్ 12 ప్రభాతవార్త :**



గ్రామ సీమలు పచ్చగా ఉండాలి పర్యావరణ పరిరక్షణ దేయంగా కోటి మొక్కల నాటి పద్మశ్రీ అవార్డు పొందిన దరిపల్లి రామయ్య ఇకలేరు. శనివారం ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపాలెం గ్రామంలో అనారోగ్యంతో ఆయన మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర ఐడిసి చైర్మన్ మువ్వా విజయబాబు సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాఘమయ్య దయానంద్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్లు ప్రగాడ సంతాపం ఆయన కుటుంబానికి సానుభూతి తెలిపారు. ఆయన సత్తుపల్లి నియోజకవర్గంలో పలు ప్రాంతాల్లో ఎన్నో మొక్కలు నాటారని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు.

## తీరు మారకుంటే చర్యలు తప్పవు..

### - హాస్పటల్ అభివృద్ధి కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే..

**సత్తుపల్లి ఏప్రిల్ 12 ప్రభాతవార్త :**



హాస్పటల్లో విధులకు హాజరయ్యే వైద్యులు విషయంలో హాస్పిటల్ పరిసరాలు పరిశుభ్రత రోగులకు అందించే ఆహార పదార్థాల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని లేని విషయంలో తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని హాస్పటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ సిబ్బందికి సూచించారు. సత్తుపల్లి ఏరియా హాస్పిటల్ లో శనివారం ఎమ్మెల్యే అధ్యక్షతన అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే వైద్యులు సకాలంలో ఆసుపత్రికి వచ్చే అందుబాటులో ఉండి రోగులకు వైద్య సేవలు అందించాలని అలాగే హాస్పటల్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లుకు సూచించారు. అలాగే ప్రతిరోజు హాస్పటల్లో ఇన్ పేషెంట్లుగా ఉండే రోగులకు అందించే భోజనం హాస్పిటల్లోనే వండి రోగులకు అందించాలని ప్యాకెట్లు రూపేనా బయట నుంచి తీసుకొచ్చి ఇవ్వటం పద్ధతి కాదని గత మూడు నెలల క్రితం ఈ విషయం కాంట్రాక్టర్కు మరియు హాస్పటల్ సూపర్డెంట్ దృష్టికి తీసుకు వచ్చినప్పటికీ మార్పు రాలేదని తగు చర్యలు తీసుకోవటానికి తాము వెనుకాడే ప్రసక్తి లేదని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద పేర్కొన్నారు . వారు తెచ్చిన వంటకాలు ఎమ్మెల్యే,కమిటీ సభ్యులు రుచి చూసి అసంతృప్తి వ్యక్తం చేశారు. హాస్పటల్లోనే పరిసరాలను పరిశీలించి ఇన్ పేషెంట్ గా ఉన్నటువంటి రోగులను పరిశీలించి వారు ఏ వ్యాధులపై వచ్చి చేరింది వైద్యం ఎలా అందిస్తున్నారు వివరాలు అడిగి ఎమ్మెల్యే తెలుసుకున్నారు. ఎమ్మెల్యే తో పాటు హాస్పటల్ సూపర్డెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు హాస్పటల్ కమిటీ సభ్యులు మోరిశెట్టి సాంబశివరావు గుప్తా ఫయాజుద్దీన్ కుమారి పార్టీ ప్రముఖులు గాదే చెన్నారావు కమలపాషా చల్లగుండ్ల నరసింహారావు పింగళి శామ్యూల్ హాస్పటల్ వైద్యులు మరియు సిబ్బంది పాల్గొన్న వారిలో ఉన్నారు.



## ఏపూరి సర్వయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన పొన్నెకల్ గ్రామ కాంగ్రెస్ కమిటీ

**కామేపల్లి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :**

కామేపల్లి మండలం పొన్నెకల్ ఎస్సీ కాలనీకి చెందిన ఏపూరి సర్వయ్య అనారోగ్యంతో ఇటీవల మృతిచెందగా వారి దశదిన కర్మ నిమిత్తం 1/2 క్వింటా బియ్యం, రూ.5000 పొన్నెకల్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, గ్రామ కమిటీ సభ్యులు చేతులు మీదుగా వారి కుటుంబ సభ్యులకు శనివారం అందజేయడం జరిగింది. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచి, కాంగ్రెస్ పార్టీ అండదండలు ఎప్పటికి ఉంటాయని, అధర్యపడవద్దని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాగండ్ల వెంకటేశ్వరరావు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెల వసంతరావు, యూత్ కాంగ్రెస్ నాయకులు వల్లభనేని అశోక్, నాయకులు దండుగుల నాగయ్య, గంగారపు భాను ప్రతాప్, ఏపూరి రాములు, వెంకటనారాయణ, ఏపూరి సత్యం, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.




## వేంసూరులో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**వేంసూర్,ఏప్రిల్ 12,ప్రభాతవార్త:**



వేంసూరు మండలం వేంసూరు మేజర్ పంచాయతీ గ్రామ రైతు వేదికలో శనివారం రోజు వేంసూరు మండలం కు చెందిన మొత్తం 54 మంది లబ్ధిదారులకు 19,39,000 రూపాయలు విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించిన సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, రాష్ట్ర మంత్రులు బట్టికి, తుమ్మలకి,పొంగులేటికి ధన్యవాదములు తెలిపిన సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్.ఈ కార్యక్రమం లో వేంసూరు మండలం కాంగ్రెస్ నాయకులు పుచ్చకాయల సోమిరెడ్డి,కాసర్ల చంద్రశేఖర్ రెడ్డి, కార్యకర్తలు తక్కెళ్ళపాటి గోపాలకృష్ణ, అక్బర్, రఫీ, మహహిళలు, యూత్ నాయుకులు, ఎన్ఎస్ యు ఐ నాయకులు గ్రామ ప్రజలు పుల్లయ్య, వేణు, రాజేష్, శివ, శ్రీను, రవి, తదితరులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ప్రజల దాహార్తి తీర్చిన మధుమోహన్ రెడ్డి టీం



**సత్తుపల్లిఏప్రిల్ 12 ప్రభాతవార్త :**

రోజురోజుకి ఎండ లు తీవ్ర రూపం దాల్చుతు ఉంటే మరోవైపు తాగునీరు లేక ఇబ్బంది పడుతున్న ప్రజలను ఆదుకునేందుకు కాంగ్రెస్ యువనేత వ్యాపారవేత్త దాసరి మధుమోహన్ రెడ్డి టీం ముందుకు వచ్చి శనివారం త్రాగినీటి సౌకర్యం కల్పించే ప్రజలకు దాహం తీర్చింది. వివరాల్లోకెళ్తే మండల పరిధిలోని గంగారం గ్రామంలోని జలగం నగర్1 లో పంచాయతీ మోటరు చెడిపోయి గత రెండు రోజుల నుంచి త్రాగునీరుగా లేక ఇబ్బంది పడుతున్న ప్రజలను కాంగ్రెస్ మండల యువనేత వ్యాపారవేత్త దాసరి మధుమోహన్ రెడ్డి ( మధుబాబు ) టీం ఆ ప్రాంతం కెళ్ళి తాగునీటి కోసం ఇబ్బంది పడుతున్న ప్రజలను వివరాలు అడిగి ఈ విషయాన్ని యువ నాయకులు దాసరి మధుమోహన్ రెడ్డి దృష్టికి టీం సభ్యులు కోలగాని చెన్నారావు అప్పారావు రమేష్ బృందం తీసుకెళ్లడంతో వెంటనే మధు మోహన్ రెడ్డి స్పందించి సొంత ఖర్చులతో దాదాపు రెండు లక్షల విలువైన10 హెచ్పి మోటారు గోదారి పైపులైను స్టార్ట్ సామాగ్రి అందించటంతో టీం సభ్యులు ఆధ్వర్యంలో మోటారు పైపులు అమర్చి త్రాగి నీటి సౌకర్యాన్ని ప్రజలు కు కల్పించారు. సకాలంలో స్పందించి త్రాగునీరు సౌకర్యం కల్పించిన యువ నాయకుడు మధుమోహన్ రెడ్డి కిజలగం నగర్ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# కొత్తకొత్తూరులో ఘనంగా జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ ర్యాలీ

- మహాత్మాగాంధీ, అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితో కాంగ్రెస్ శ్రేణులు పని చేయాలి
- ఏఎంసి చైర్మన్ వెన్నపూసల సీతారాములు పిలుపు




నేలకొండపల్లి, ఏప్రిల్ 12 (ప్రభాతవార్త):

ఏఐసిసి పిలుపు మేరకు రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాలతో శనివారం కొత్తకొత్తూరు గ్రామం నందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు జై బాపు, జైభీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా భారీ ర్యాలీని విజయవంతంగా నిర్వహించారు. గ్రామ వీధులలో వారు నినాదాలు చేస్తూ ప్రదర్శన జరిపారు. ఈ సందర్భంగా నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు కాంగ్రెస్ శ్రేణులతో జై బాపు, జైభీమ్, జై సంవిధాన్ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం జరిగిన సభలో స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను కేంద్ర బిజెపి ప్రభుత్వం అవమానిస్తోందని ఆయన ఆరోపించారు. దేశంలోని విద్యా వ్యవస్థలను బిజెపి ప్రభుత్వం భ్రష్టుపట్టిస్తోన్నదని ఆయన విమర్శించారు. అహింసా మార్గంలో దేశానికి స్వాతంత్ర్యం సాధించి పెట్టిన జాతిపిత మహాత్మాగాంధీతో పాటు ప్రజల స్వేచ్ఛ, సమానత్వం కోసం భారత రాజ్యాంగం రచించిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌లను బిజెపి, ఆర్ఎస్ఎస్‌లు అవమానిస్తోన్నాయని ఆయన అన్నారు. మహనీయుల ఆశయాలను కాపాడటంతో పాటు ప్రజలకు స్వేచ్ఛను ప్రసాదించిన రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ, ఏఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జునఖర్గే ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ దేశ వ్యాప్తంగా జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ ర్యాలీ నిర్వహిస్తోందని ఆయన తెలిపారు. జాతిపిత మహాత్మాగాంధీ, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితో కాంగ్రెస్ శ్రేణులు పని చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఏఎంసి మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు కొడాలి గోవిందరావు, బొడ్డు బొందయ్య, వల్లాల రాధాకృష్ణ, వంగవీటి నాగేశ్వరరావు, గుండా బ్రహ్మం, లక్కం ఏడుకొండలు, మామిడి వెంకన్న, మైసా శంకర్, చిట్టెంశెట్టి వెంకటేష్, దోసపాటి చంద్రశేఖర్, ఆర్.బాబురెడ్డి, గుడిబోయిన వెంకటేశ్వర్లు, కడియాల నరేష్, కైలాసపు వెంకటేశ్వర్లు, జంగం లక్ష్మీనారాయణ, కైలాసపు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ లక్ష్యమే ప్రధానమంత్రి నరేంద్రమోడి ధ్యేయం

- బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి వెల్లడి
- కొత్తకొత్తూరులో గావ్‌చలో అభియాన్ విజయవంతం

నేలకొండపల్లి, ఏప్రిల్ 12 (ప్రభాతవార్త):






వికసిత్ భారత్ లక్ష్యమే ప్రధానమంత్రి నరేంద్రమోడి ప్రభుత్వ ధ్యేయమని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి వెల్లడించారు. దేశం అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ప్రధాన మంత్రి నరేంద్రమోడి ప్రభుత్వం ప్రగతిపథంలో ముందుకు సాగుతుందని ఆయన చెప్పారు. బిజెపి జాతీయ కమిటి ఇచ్చిన గావ్‌చలో, బస్తీచలో అభియాన్ పిలుపు మేరకు శనివార ం నేలకొండపల్లి మండల బిజెపి కమిటి అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో కొత్తకొత్తూరు గ్రామం నందు జరిగిన గావ్‌చలో అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. కొత్తకొత్తూరు గ్రామంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా కొత్తకొత్తూరు గ్రామం లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణ నందు బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి బిజెపి శ్రేణులతో కలిసి ఊడ్చి శుభ్రం చేసారు. గ్రామంలో విశ్వకర్మ యోజన పథకం ద్వారా లబ్ది పొందిన లబ్దిదారులను ఆయన శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన బిజెపి పార్టీ సమావేశంలో కొండపల్లి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రగతిశీల నిర్ణయాలను ప్రజలలోకి తీసుకు వెళ్ళాల్సిన బాధ్యత బిజెపి కార్యకర్తలదేనని ఆయన చెప్పారు. గ్రామ స్థాయి నుంచి బిజెపి పార్టీని బోపేతం చేయాలని ఆయన చెప్పారు. అనంతరం స్థానిక విలేకరులతో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ అధికారం లోకి తీసుకు రావాలని బిజెపి పార్టీ ముందుకు పోతున్నదని ఆయన చెప్పారు. కేంద్రం లోని ప్రధానమంత్రి నరేంద్రమోడి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఆయన వివరించి చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం కన్వీనర్ మేకల సంతోష్‌రెడ్డి, బిజెపి కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు చావా కిరణ్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు వేణుగోపాల్‌రెడ్డి, పివి చంద్రశేఖర్, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు మన్నె కృష్ణారావు, మండల బిజెపి అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు షేక్.పరీవుద్దీన్, మండల బిజెపి మైనార్టీ మోర్చా అధ్యక్షుడు సయ్యద్ మోహినుద్దీన్, మండల బిజెపి నాయకులు తోగాటి నాగాచారీ, ఎలిగేటి గిరి, పురాణం దివాకర్, గెల్లా సాయి, కొండ హర్షవర్ధన్, కందరబోయిన గోపి, కంటు లక్ష్మీనారాయణ, కట్టా అప్పారావు, ఎలిగేటి వెంకటేష్, బొల్లా వెంకటేశ్వర్లు, కాశంగి వెంకటేశ్వర్లు, బొల్లా రవి తదితరులు పాల్గొన్నారు.

# నేలకొండపల్లి మండల తహసీల్దార్ జే.మాణిక్యరావు బదిలీ

నేలకొండపల్లి, ఏప్రిల్ 12 (ప్రభాతవార్త):

నేలకొండపల్లి మండల తహసీల్దార్ జే.మాణిక్యరావును బదిలీ చేస్తూ జిల్లా అడిషనల్ కలక్టర్ శ్రీనివాసరెడ్డి ఉత్తర్వులు జారీ చేసారు. గత ఏడు నెలల క్రితం ఆదిలాబాద్ నుంచి ఇక్కడి మండల తహసీల్దార్‌గా జే.మాణిక్యరావు బదిలీ పై వచ్చారు. కాగా, ఇక్కడి మండల తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న జే.మాణిక్యరావును ఖమ్మం కల్టరేట్‌కు బదిలీ చేసారు. ఖమ్మం కలక్టరేట్‌లో పని చేస్తున్న వి.వెంకటేశ్వర్లును నేలకొండపల్లి మండల తహసీల్దార్‌గా నియమిస్తున్నట్లు ఆఉత్తర్వులో పేర్కొన్నారు. సోమవారం నేలకొండపల్లి మండల తహసీల్దార్‌గా వి.వెంకటేశ్వర్లు బాధ్యతలు స్వీకరించనున్నట్లు సమాచారం.






## పద్మశ్రీ వనజీవి రామయ్యకు కూసుమంచి ప్రెస్ క్లబ్ ఘన నివాళి..

కూసుమంచి, ఏప్రిల్ 12 (ప్రభాతవార్త) :

ప్రకృతి ప్రేమికుడు వనజీవి రామయ్య లేని లోటు తీర్చలేనిదని కూసుమంచి మండలం జర్నలిస్ట్ కమిటీ అధ్యక్షుడు పెంద్ర అంజయ్య, ప్రధాన కార్యదర్శి వెంకయ్య అన్నారు. ఈ సందర్భంగా శనివారం మండలకేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో వనజీవి రామయ్య మరణంపట్ల విచారం వ్యక్తంచేశారు. ఆయన ఆత్మకు శాంతిచేకూరాలని ప్రార్థించారు. ఆయన కుటుంబ సభ్యులకు ఒక ప్రకటనలో ప్రగాఢ సానుభూతిని ప్రకటిస్తున్నామని కూసుమంచి జర్నలిస్టులు అన్నారు. గత కొంత కాలంగా పద్మశ్రీ వనజీవి రామయ్య అనారోగ్యంతో బాధపడుతూ.. ఖమ్మం జిల్లా ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం పరమపదించారని తెలిపారు. కోటి మొక్కలు నాటి, వన వృద్ధికి పాటుపడిన ఆయన సేవలకు గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం 2017లో పద్మశ్రీతో సత్కరించిందని వారు గుర్తు చేశారు. ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన రామయ్య మరణ వార్త ప్రకృతి ప్రేమికులను కలిచి వేసిందని, ప్రకృతికే జీవం పోసిన వ్యక్తి ప్రకృతినుంచి, మన అందరి నుంచి విడిపోయిన విషాదం కన్నీటిని మిగిల్చిందని అన్నారు. సంతాపం ప్రకటించిన వారిలో కమిటీ బాధ్యులు రంజాన్ అలీ, కర్లబాబు, గోవింద రెడ్డి, వెంకట్ రెడ్డి, కొండా శ్రీనివాస్ రావు, ఇరుగు శ్రీను, జిల్లపల్లి వెంకటేశ్వర్లు, రామబ్రహ్మం, సతీష్, భార్గవ్, నాగార్జున, జనార్దన్, వెంకటేష్, గరిడె నాగేశ్వరరావు, రమేష్, రాజేష్, తదితరులున్నారు.

## అన్నారుగూడెంను సందర్శించిన ఖమ్మం జిల్లా ఎలక్ట్రిసిటి ఎస్ఈ

తల్లాడ, ఏప్రిల్ 12, ప్రభాతవార్త



మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామాన్ని ఖమ్మం జిల్లా ఎలక్ట్రిసిటి ఎస్ఈ ఇనుగుర్తి శ్రీనివాసాచార్యులు దర్శించారు. ఈ సందర్భంగా అన్నారుగూడెం వాసులు ఆపతి వెంకట రామారావు ఆధ్వర్యంలో సాయిబాబా కళ్యాణ మండపంలో సభా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు వారికి అభినందనలు తెలుపుతూ శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆపద వెంకట రామారావు, దొడ్డా శ్రీనివాసరావు, తుమ్మలపల్లి రమేష్, దుగ్గినేని సత్యనారాయణ, పులి వెంకటేశ్వర్లు, పులి వెంకటేశ్వర్లు, పొన్నం కృష్ణ, దొడ్డా చిన్నశ్రీనివాసరావు, ఆపతి కృష్ణయ్య, దూదిపాల రాణా ప్రతాప్, ఎలక్ట్రిసిటీ ఏడిఈ సతీష్, ఏఈ ప్రసాద్ ఎల్ఐ శంకర్‌రావు, ఎస్ఎల్ ఐ. శ్రీనివాసరావు, గ్రామపంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ స్థాయిలో బిజెపి బలోపేతమే లక్ష్యం

తల్లాడ, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

పార్టీ ఆవిర్భావ వేడుకలను పురస్కరించుకుని గావ్ చలో బస్తా చలో అభియాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం రేజర్ల అంజనాపురం పాఠశాలలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. తెలగవరం గ్రామంలో కేంద్ర ప్రభుత్వం లబ్దిదారులకు సన్మాన కార్యక్రమం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం శుభ్రం చేసి తల్లాడలోని రేషన్ షాప్‌ను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఐవి రమేష్, జిల్లా పార్లమెంటరీ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు, తల్లాడ మండల అధ్యక్షుడు చల్లా నాగులు, ఉపాధ్యక్షుడు సంగీతం సాయిచంద్, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు ఉద్దగిరి రామారావు, వేము అశోక్, గొల్ల మందల నరేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి రామయ్య దేవస్థానంలో కన్నులపండువగా చక్రతీర్థం

**-ముగిసిన శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు**

**భద్రాచలం, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో మార్చి 30వ తేదీ నుంచి వసంతపక్ష ప్రయుక్త శ్రీరామనవమి తిరుకళ్యాణ బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ తరుణంలో ఈ నెల 6వ తేదీన శ్రీసీతారాముల కళ్యాణం, 7వ తేదీన శ్రీసీతారామ పట్టాభిషేకోత్సవాలు కన్నులపండువగా జరిగాయి. అనేక యేండ్ల తరువాత ప్రభుత్వ లాంఛనాలతో సీఎం ముత్యాల తలంబ్రాలు, పట్టువస్త్రాలు సమర్పించడంతో ఈ యేడు శ్రీస్వామి వారి కళ్యాణం ప్రత్యేకత చాటుకుంది. కాగా శనివారం శ్రీస్వామి వారి దేవస్థానం చక్రతీర్థం









మహోత్సవాన్ని అర్చకస్వాములు శాస్త్రోక్తంగా నిర్వహించారు. చక్రతీర్థం క్రతువులో భాగంగా దేవస్థానం అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భద్రుని మండపంలో అభిషేకం, ఛతుఃస్థానార్చన, అనంతరం శ్రీస్వామి వారి సుదర్శన చక్రాన్ని భక్తుల జయ జయ ధ్వానాలు, వేదమంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ పవిత్ర గోదావరి నదికి తీసుకుని చక్రతీర్థం మహోత్సవాన్ని నిర్వహించారు. దేవస్థానం ఆవరణలో పూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా రాత్రి శ్రీస్వామి వారిని అంతరాలయంలో మూలవరుల నుంచి ఉత్సవమూర్తులలోకి సీతారాములను ఆవాహనం పూజలు చేసి శేషవాహనంపై ఆశీనులను చేసి తిరువీధి సేవ నిర్వహించారు. భక్తుల మధ్యకు శేషవాహనంపై నుంచి దర్శనమిచ్చిన భద్రాద్రి రామయ్యకు హారతులు పట్టి, భక్తులు పుష్ప, ఫల, ప్రసాద నివేదన చేస్తూ నీరాజనం పలికారు.

అనంతరం దేవస్థానంలో ధ్వజారోహణం, ద్వాదశ ప్రదక్షిణములు, ద్వాదశారాధనలు, శ్రీపుష్పయాగం క్రతువులను కన్నులపండువగా నిర్వహించారు.



శనివారం శ్రీస్వామి వారి బ్రహ్మోత్సవాలు విజయవంతంగా ముగియడంతో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి హర్షం వ్యక్తం చేశారు. సమన్వయంతో ఉత్సవాలను విజయవంతం చేసిన దేవస్థాన అధికార యంత్రాంగాన్ని, వైదిక సిబ్బందిని అభినందించారు. ప్రోత్సహించిన దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి శైలజ రామయ్యార్, ఎండోమెంట్ కమీషనర్ శ్రీధర్‌లకు, సహకరించిన జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్, జిల్లా ఎస్పీలకు ధన్యవాదాలు తెలియజేశారు.

# ఆదర్శనీయుడు కుంజా బొజ్జి

**-వర్గ పోరాటాలు కొనసాగించడమే కుంజా బొజ్జికి మనమిచ్చే నివాళి**

**- బొజ్జిస్ఫూర్తితో క్షేత్రస్థాయిలో పార్టీని నిర్మించాలి**

**- 4వ వర్ధంతి సభలో వక్తలు ఉద్ఘాటన**

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**

మాజీ ఎమ్మెల్యే కుంజా బొజ్జి ఆదర్శనీయుడని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజె రమేష్‌లు అన్నారు. కుంజా బొజ్జి 4వ వర్ధంతి సభ సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో రాజుపేట (ఎమ్మెల్యే కాలనీలో ) పార్టీ సీనియర్ నాయకులు నాదెళ్ల లీలావతి అధ్యక్షతన జరిగింది. నాయకులు మాట్లాడుతూ కుంజ బొజ్జి భద్రాచలం నియోజకవర్గం లో మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా తన బాధ్యతలను నీతి,నిజాయితీలతో ఆదర్శవంతంగా నిర్వహించారని కొనియాడారు. భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధిలో ఆయన పాత్ర మరువలేనిదని అన్నారు. సిపిఎం అధికారంలో లేకున్నా సమర్థవంతమైన ప్రతిపక్ష పాత్ర పోషించిందని నియోజకవర్గ సమస్యల పట్ల చిత్తశుద్ధితో పని చేసిందని అన్నారు. ఏజెన్సీ సమస్యల పైన కుంజా బొజ్జి అసెంబ్లీలోను, బయట పోరాటాలలోను తనదైన శైలిలో ప్రస్తావించే వారన్నారు. వ్యవసాయ కూలీలకు కూలి రేట్లు పెరగాలని, రైతాంగానికి గిట్టుబాటు ధర కావాలని, కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని పార్టీ నిర్వహించే వర్గ పోరాటాలలో మరుకైన పాత్ర పోషించారని అన్నారు. కుంజా బొజ్జి కార్యకర్తల పట్ల ఎంతో ప్రేమతో మెలిగే వారన్నారు. నిరంతర అధ్యయనశీలి బొజ్జి అని అన్నారు. పత్రికలు సాహిత్యం ను చదవాల్సిన ప్రాధాన్యత గురించి నొక్కి చెప్పేవారని అన్నారు. నేడు దేశంలో కులం మతం పేరుతో ప్రజల మధ్య ఐక్యతను దెబ్బతీసి రాజకీయ ప్రయోజనాలు పొందాలని చూస్తున్నారని, వారి భావజాలానికి వ్యతిరేకంగా సాంస్కృతి రంగంలో మన కృషి పెరగాల్సిన అవసరం ఉందని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పోరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ రాజ్యాంగాన్ని అపహస్యం చేస్తోందని విమర్శించారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తాను ఇచ్చిన హామీలను నిలబెట్టుకోకుండా ప్రజల సమస్యలను గాలికి వదిలేస్తుందని అన్నారు. ప్రజా



సమస్యలపై అధ్యయనం చేయడం ద్వారా వాటి పరిష్కారం కోసం పోరాటాలు రూపొందించాలని పిలుపునిచ్చారు. బొజ్జి స్ఫూర్తితో నిరంతరం వర్గ పోరాటాలు కొనసాగించడమే ఆయనకు మనం ఇచ్చే ఘన నివాళి అని స్ఫూర్తితో క్షేత్రస్థాయిలో పార్టీని నిర్మించాలని పిలుపునిచ్చారు. ముందుగా కుంజ బుజ్జి స్తూపం వద్ద పార్టీ పతాకాన్ని జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు ఆవిష్కరించగా బొజ్జి గారి చిత్రపటానికి పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ పూలమాల వేశారు. అనంతరం నాయకులు కార్యకర్తలు పూలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎం.బి.నర్సారెడ్డి, కొలగాని బ్రహ్మాచారి, గడ్డం స్వామి, బండారు శరత్ బాబు, సున్నం గంగా పార్టీ సీనియర్ నాయకులు జిఎస్ శంకర్రావు, బిబిజి తిలక్, ఎం.వి.ప్రసాదరావు, పి.సంతోష్ కుమార్, డి సీతాలక్ష్మి, కోరాడ శ్రీనివాస్, డి.రాఘ వయ్య, ఉస్తేలాజ్యోతి, కుంజాశ్రీనివాస్, నంద్ర భూపేంద్ర, డి కనక శ్రీ,చొక్కా మాధవరావు, చాట్ల శ్రీనివాస్, సీనియర్ నాయకులు .నారాయణ, పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాద బాధితులకు రూ:25వేల ఆర్థిక సహాయం



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

ఆదివాసి టీచర్స్ అసోసియేషన్, ఆదివాసి సంక్షేమ పరిషత్ దుమ్ముగూడెం మండల శాఖ ఆధ్వర్యంలో పిరాయిగూడెం గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కి గురైన వాగెలక్ష్మి, బొర్ర లక్ష్మి, సోడి మంగమ్మ, సోందె సమ్మక్క, కారం సోమమ్మ, వాగె లక్ష్మయ్యలకు ఏటిఏ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరి జయ బాబు, ఏఎస్పీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోయం కామరాజు చేతులతో ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ దుమ్ముగూడెం మండల శాఖ ఆధ్వర్యంలో సేకరించిన ఆర్థిక సహాయం రూ:25వేల, 50 కిలోల బియ్యం ,12 ప్లేట్లులను అందజేశారు. ఈ సందర్భంగా,ఏటిఏ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరి జయ బాబు,ఏఎస్పీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోయం కామరాజు మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అగ్ని ప్రమాదానికి గురైన కుటుంబాలకు తక్షణమే పక్క గృహాలు మంజూరు చేయాలని, వారికి రావలసిన తక్షణ ఆర్థిక సహాయం ప్రభుత్వం నుండి అందించాలని, ఇతర స్వచ్ఛంద సేవా సంస్థలు స్పందించి తక్షణమే బాధిత కుటుంబాలకు కావలసిన మౌలిక వస్తువులు కల్పించుటకు ప్రతి ఒక్కరు ఆర్థిక సహాయం చెయ్యాలని కోరారు. దుమ్ముగూడెం మండల కేంద్రంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏటిఏ రాష్ట్ర కార్యదర్శి కల్లూరి బొర్రయ్య,సవలం వీరాస్వామి, ఏటిఏ మండల అధ్యక్షులు వాసం ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి పూనెం రమేష్, ఏఎస్పీ మండల అధ్యక్షులు కుర్సం రవి, మట్ట వెంకటేశ్వర్లు, కారం శ్రీను, తెల్లం హరికృష్ణ, కోరం మురళి, కారం నవీన్, వాగే వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ బోర్డు సవరణ చట్టాన్ని రద్దు చేయాలి

**-సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు కల్లూరి వెంకటేశ్వరరావు**



**చర్ల, ప్రభాతవార్త :**

సీపీఐ జాతీయ సమితి పిలుపులో భాగంగా శనివారం చర్ల మండలంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టిన సందర్భంగా సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు, భద్రాచలం డివిజన్ కార్యదర్శి కల్లూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ... కేంద్ర ప్రభుత్వం భిన్న సంస్కృతులు, భిన్న జాతులు, భాషలు, మతాలు కలిగిన 147 కోట్ల మంది భారతీయులను ఒక తాటిపైకి తెచ్చిన మన రాజ్యాంగ స్ఫూర్తిగా విఘాతం కలిగిస్తున్నారని, 370 ఆర్టికల్ రద్దు, ట్రిపుల్ తలాక్ రద్దు, వక్ఫ్ చట్ట సవరణ లాంటి విషయంలో అందరినీ విశ్వాసంలోకి తీసుకోకుండా ఏకపక్షంగా చట్టాలు చేస్తూ మైనార్టీలను అభద్రతాభావానికి గురి చేస్తున్నారని, దేశంలో స్వేచ్ఛ ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడ్డాయని, ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు బనాయిస్తూ నిర్బంధాల గురి చేస్తున్నారని మండిపడ్డారు.

దళితులు, ఆదివాసీలు, బలహీనవర్గాలపై దాడులు, మహిళలపై లైంగిక దాడులు, మైనార్టీలపై దాడులు, జరుగుతున్నాయని, నూతన జాతీయ విద్య విధానం పేరుతో విద్యను కార్పొరేట్ ఇక్కడ, కాషాయికరణ చేస్తున్నారని పోరాడి సాధించుకున్న కార్మికుల హక్కులను హరించే విధంగా నాలుగు లేబర్ కోళ్ల తెచ్చి కార్మికులకు ఉద్యోగ భద్రత లేకుండా చేస్తున్నారని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు అడ్డగర్ల తాతాజీ, మండల సమితి సభ్యులు చల్లా లక్ష్మీనారాయణ, కల్లూరి సీతారాములు, ఉప్పులూరి నాగరాజు, తోట శ్రీను, ఉప్పులూరి వెంకట నరసమ్మ, కట్టం రత్తమ్మ, రమణ, మహేష్, రాజు, రామకృష్ణ,నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.